ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
20
బుధవారం 3 జనవరి 2018



ఇదీ లెక్క..

జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాలు	: 896
మినీ అంగన్‌వాడీ కేంద్రాలు	: 173
అంగన్ వాడీ టీచర్లు	: 820
మినీ అంగన్ వాడీ టీచర్లు	: 33
టీచర్ ఖాళీలు	: 216
ఆయాలు	: 735 మంది
ఐదేళ్ల లోపుచిన్నారులు	: 33వేలు (సుమారు)
గర్భిణులు, బాలింతలు	: 10,500 (సుమారు)

- సమస్యల వలయంలో అంగన్ వాడీ కేంద్రాలు
- అద్దె గదుల్లో, అరకొర వసతుల నడుమ కొనసాగింపు
- భోజనంలో కనీస నాణ్యతకు తిలోదకాలు
- పిల్లలను పంపేందుకు తల్లిదండ్రుల విముఖత
- చాలాచోట్ల పట్టుమని పది మంది చిన్నారులూ కరువు



అంగడంగడి!

చెన్నూరు మండలం ఒడ్డెపల్లి అంగన్‌వాడి కేంద్రంలో నలుగురే చిన్నారులు

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిస్థితి అంగడంగడిలా తయారైంది. చాలాకేంద్రాలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇరికిరుకు అద్దె గదుల్లో, అరకొర వసతుల నడుమ కొనసాగుతున్నాయి. సుమారు 216 కార్యకర్తల పోస్టులు, 334 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయాచోట్ల కేంద్రాలు ఎప్పుడు తెరుచుకుంటాయో, ఎప్పుడు మూసి ఉంటాయో తెలియని పరిస్థితి ఉన్నది. పలు కేంద్రాలు శిథిలావస్థకు చేరగా, చిన్నారులు బిక్కు బిక్కుమంటూ గడపాల్సి వస్తున్నది. ప్రహరీలు లేక పురుగూపుట్రా భయం పొంచి ఉన్నది. నిర్వహణ లేక, ఖాళీ స్థలం కానరాక ఆటవస్తువులు అటకెక్కాయి. పేరుకు పౌష్టికాహారం అయినప్పటికీ భోజనంలో కనీస నాణ్యత కరువైంది. కేంద్రాల్లో చిన్నారులకు రక్షణ ఎలాగూ లేదు.., కనీసం అక్షరజ్ఞానానికీ నోచుకోకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పంపేందుకు ముందుకురావడంలేదు. ఫలితంగా జిల్లాలోని ఏ అంగన్ వాడీ కేంద్రంలోనూ పట్టుమని పది మంది చిన్నారులు కానరావడం లేదు.

మధ్యపేజీల్లో

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

ఎంఎన్ సీ బిల్లు వద్దే వద్దు!

- జాతీయ వైద్య కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల ఆందోళన
- మంచిర్యాలలో ర్యాలీ.. కలెక్టరేట్ ఎదుట ధర్నా
- 12 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేత
- కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మద్దతు

7

బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా

రాహుల్‌రాజ్

3

జిల్లాలో 'బిట్‌కాయిన్' బిజినెస్ చాప కింద నీరులా విస్తరిస్తున్నది. పెట్టిన డబ్బు 18వారాల్లో రెట్టింపవుతుందనే ప్రచారం జోరుగా సాగుతున్నది. ఈ క్రమంలో సుమారు 1700 మంది జిల్లావాసులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఆన్ లైన్ బిజినెస్‌లో ఆరితేరిన కొందరు వెనుకుండి తతంగం నడిపిస్తుండగా, పలువురు పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టినట్లు వార్తలు వెలువడుతున్నాయి. బిట్‌కాయిన్స్ వినియోగానికి చట్టబద్ధత లేదని ఆర్‌బీఐ హెచ్చరిస్తున్నా, పలువురు బేఖాతరు చేస్తున్న తీరు, చర్చనీయాంశంగా మారింది.

3

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

విస్తరిస్తున్న 'బిట్‌కాయిన్' బిజినెస్

- జిల్లాలో ఇప్పటికే 1700 మంది రిజిస్ట్రేషన్
- పెద్దమొత్తంలో పెట్టుబడులు
- ఆర్బీఐ హెచ్చరికలు బేఖాతరు



జిల్లాలో ఫోరెన్సిక్ ల్యాబ్

- ఏడు నెలల్లో ఏర్పాటు
- రూ.50 లక్షల కేటాయింపు
- అందుబాటులోకి లైవ్ స్కానర్
- కేసుల దర్యాప్తు ఇక వేగవంతం



రాష్ట్రప్రభుత్వం జిల్లాకు ఫోరెన్సిక్ ల్యాబ్‌ను మంజూరుచేసింది. రూ.50 లక్షలు కేటాయించడంతో పాటు ఏడు నెలల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించింది. సిరాలజీ, టాక్సాలజీ విభాగాలు అందుబాటులోకి రానుండగా నేర పరిశోధన వేగవంతం కానుంది.

◆ మంచిర్యాల క్రైం

9

'నిరంతర' ఆనందం..



- వ్యవసాయానికి 24 గంటల విద్యుత్
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- ఆ వెంటే అనుమానాలు
- ఆటోస్టార్టర్ల తొలగింపుపై మల్లగుల్లాలు

భైంసా, జనవరి 2 : రాష్ట్రసర్కారు నూతన సంవత్సర కానుకగా జనవరి 1నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నది. దీనిపై మెజారిటీ రైతుల్లో హర్షం వ్యక్తమవుతున్నప్పటికీ పలువురు రైతుల్లో అనుమానాలు ఇంకా తొలగిపోలేదు.అధికారుల సూచనమేరకు కొందరు స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్లను తొలగించుకుంటుండగా, పలువురు వెనుకాముందు ఆడుతున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాను కొంతకాలం పరిశీలించిన తర్వాతే స్టార్టర్లను తొలగించుకోవాలని భావిస్తున్నారు. కాగా, ఆటో స్టార్టర్ల తొలగింపు, నిరంతర విద్యుత్ సరఫరాపై రైతుల నుంచి మిశ్రమ స్పందన లభిస్తున్నది.

ఆటో స్టార్టర్ల తొలగింపుపైనే చర్చ..

ప్రస్తుతం అన్నదాతలంతా ఆటో స్టార్టర్ల తొలగింపుపైనే చర్చించుకుంటున్నారు. నిన్న మొన్నటి దాకా విద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల ఎదుర్కొన్న కష్ట, నష్టాలను గుర్తు చేసుకుంటున్నారు. గతంలో రాష్ట్రంలో కరెంట్ కొరత కారణంగా సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. వేళాపాలా లేకుండా విద్యుత్ కోతలు ఉండేవి. దశలవారీగా 9 గంటల విద్యుత్ సరఫరా జరిగేది. ఈ 9 గంటల్లో పగలు 3 గంటలు, రాత్రి 6 గంటలపాటు విద్యుత్ సరఫరా అయ్యేది. అది కూడా ఎప్పుడు వస్తుందో? ఎప్పుడు పోతుందో? తెలియని పరిస్థితి. దీంతో పంటలను దక్కించుకోవాలనే తాపత్రయంతో అన్నదాతలు రాత్రిళ్లు పొలాలకు చేరుకొని కరెంటు ఎప్పుడొస్తుందా అని పడిగాపులు కాయాల్సి వచ్చేది. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకే విద్యుత్ సరఫరా జరిగినప్పుడు పంపుసెట్లు ఆటోమెటిక్‌గా ఆన్ అయిపోయి, పొలంలో నీళ్లపారేలా రైతులు ఆటోస్టార్టర్లు ఏర్పాటు చేసుకున్నారు. అయితే ప్రస్తుతం రెప్పపాటు సమయం కూడా సరఫరాలో అంతరాయం రానివ్వం అంటూ ప్రభుత్వం ఆత్మవిశ్వాసంతో ప్రకటించి అమలుచేస్తున్నది.. ఈక్రమంలో ఆటోస్టార్టర్ల అవసరం లేకుండా పోతోంది. అయితే వాటి తొలగింపు విషయంలో సందిగ్ధత కొనసాగుతున్నది.



స్టార్టర్ పక్కనే ఆటోస్టార్టర్

అన్నదాతల్లో అనుమానాలు

రెండు రోజులుగా 24 గంటల విద్యుత్ సరఫరా ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగుతున్నప్పటికీ పలువురు రైతులకు ఇంకా పూర్తి నమ్మకం ఏర్పడలేదు. ఈ క్రమంలోనే ఆటోస్టార్టర్ల తొలగింపుపై కొంత మంది రైతులు స్పందించడం లేదు. నిరంతర విద్యుత్ సరఫరా ఎంతకాలం కొనసాగిస్తారో అనే సందేహం అందరిలోనూ ఉన్నది. ఇచ్చిన హామీని అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైతే తాము మళ్లీ ఆటోమెటిక్ స్టార్టర్లను ఆశ్రయించాల్సి ఉన్నందున ఇప్పుడు వాటిని తొలగించి మళ్లీ అమర్చుకోవడం ఎందుకని మరి కొంత మంది రైతులు పేర్కొంటున్నారు.

అనుమానాలు వద్దంటున్న అధికారులు

విద్యుత్ శాఖాధికారులు రైతుల అనుమానాలను, సందేహాలను కొట్టిపారేస్తున్నారు. ఇప్పటికే రైతులకు పూర్తిస్థాయిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని వారు చెబుతున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం కరెంట్ కోత లేదని, విద్యుత్ సరఫరా సరిగా లేక రైతులు ఇబ్బందులు పడుతున్న ఉదంతాలు కూడా లేవని అంటున్నారు. 24 గంటల పాటు విద్యుత్ సరఫరాలో సాంకేతిక లోపాలు ఏర్పడకుండా ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకున్నామని పేర్కొంటున్నారు.

24 గంటలు అవసరం లేదు

- కొత్తకాపు నాథం, రైతు, చింతల్‌బోరి, భైంసా మండలం, నిర్మల్ జిల్లా



పగటిపూట అంతరాయం లేకుండా 9 గంటల విద్యుత్ అందిస్తే సరిపోతుంది. 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో ప్రయోజనమేది లేదు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలకు సరిపడా సాగు నీరు అందుతుందో, లేదోననే అనుమానాలున్నాయి. నిరంతర విద్యుత్ సరఫరా వల్ల నీరు, విద్యుత్ వృథా అయ్యే ప్రమాదముంది.

ఆటోస్టార్టర్లు తొలగించవద్దు..


- జె.రాజు, రైతు కూలీ సంఘం ప్రతినిధి, భైంసా, నిర్మల్ జిల్లా



వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌కు ప్రత్యేకంగా ఫీడర్లు ఏర్పాటు చేయాలి. రైతులకు 24గంటల విద్యుత్‌ను అందిస్తున్నామనే సాకుతో ఉన్న ఆటోస్టార్టర్ల సౌకర్యాన్ని తొలగించొద్దు. పూర్తిస్థాయిలో సరఫరా చేస్తున్నారనే నమ్మకం కలిగాకే ఈ విషయం గురించి ఆలోచిస్తే బాగుంటుంది.

స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

- సోలంకి భీంరావ్, కోఆప్షన్ సభ్యుడు, భైంసా, నిర్మల్ జిల్లా



24 గంటల పాటు విద్యుత్ సరఫరా ప్రారంభమైన నేపథ్యంలో రైతులు ఆటోస్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి. ఆటోస్టార్టర్ల వల్ల వ్యవసాయ బావుల్లో నిరంతరాయంగా మోటార్లు పనిచేసి, నీరు అడుగంటిపోయే ప్రమాదం ఉంది.

అప్పటిదాకా తొలగించొద్దు

- లక్ష్మణ్, రైతు, భైంసా, నిర్మల్ జిల్లా



పంటలకు నీరు అందించేటప్పుడు చేను నుంచి బావి వరకు రావడం ఇబ్బందిగా ఉంటుంది. మధ్యలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. నిరంతర విద్యుత్ సరఫరా సజావుగా కొనసాగితే మేమే స్వచ్ఛందంగా ఆటోస్టార్టర్లను తొలగిస్తాం. అప్పటి వరకు ఎలాంటి ఒత్తిడి తీసుకరావద్దు.

చదివేటపుడు జాగ్రత్త..

పరీక్షలకు సీరియస్‌గా సిద్ధమవుతున్నారా? రెప్ప వాల్చకుండా చదివేస్తున్నారా! విద్యార్థులూ.. జరభద్రం. విశ్రాంతి లేకుండా అదేపనిగా చదువులో మునిగితే కళ్లకు ప్రమాదమంటున్నారు నేత్ర వైద్య నిపుణులు. ఇందుకోసం పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. - భైంసా



పుస్తకాలతో కుస్తీ

పరీక్షల సీజన్ కావడంతో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. రాత్రి 12 గంటల దాకా అదేపనిగా చదివేస్తున్నారు. కానీ రెప్ప వాల్చకుండా చదువుతుంటే కంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని నేత్ర వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

40 శాతం మందికి సమస్యలు

చాలా మంది విద్యార్థులు చదువుకునేటపుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించరు. ఫలితంగా చిన్నవయస్సులోనే కంటిసమస్యలు, తలనొప్పి బారిన పడుతుంటారు. దాదాపు 40 శాతం మంది విద్యార్థులు కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని ఓ అధ్యయనంలో తేలింది. తన వద్దకు వచ్చే ప్రతి పది మంది పిల్లల్లో నలుగురికి పైగా కంటి సమస్యలు ఉన్నవారేనని భైంసా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కాశీనాథ్ పేర్కొన్నారు. చాలా మంది విద్యార్థులు కంటికి విశ్రాంతి ఇవ్వడం లేదనీ, ఇది ఏమంత మంచిది కాదని ఆయన పేర్కొన్నారు.



అచ్చు సక్రమంగా ఉందా?

పాఠ్యపుస్తకాల్లో ముద్రించిన అక్షరాలు సక్రమంగా లేకపోతే నేత్రాలపై ఒత్తిడి పెరుగుతుందని కంటి వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో రక్తం సక్రమంగా లేకపోవడం కూడా నేత్రాలపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ప్రతి విద్యార్థి చదివేటపుడు 30 నిమిషాలకోసారి విశ్రాంతి తీసుకోవడ ద్వారా కంటి సమస్యల నుంచి బయటపడవచ్చని సూచిస్తున్నారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా 8గంటలు నిద్రపోవాలనీ, లేకపోతే కంటి సమస్యలు తప్పవంటున్నారు. అంతేకాకుండా ఏడాదికి ఒకసారి పిల్లల నేత్రాలను తప్పనిసరిగా పరీక్షించాల్సిన అవసరముందని చెబుతున్నారు. పోషకాహార లోపం కూడా దృష్టి మందగించేలా చేస్తుందని స్పష్టం చేస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

- కంటికీ, పుస్తకానికి నడుమ కనీసం ఒక అడుగు దూరం ఉండాలి.
- వెలుతురు సరిగ్గా లేని గదుల్లో చదువరాదు.
- ప్రతి నిమిషానికి 12 నుంచి 15సార్లు కంటి రెప్ప కొడుతూ ఉండాలి.
- పుస్తకంపై నీడ పడకుండా జాగ్రత్త తీసుకోవాలి.
- కళ్లపై కాకుండా పుస్తకంపైనే వెలుతురు ఉండేలా చూసుకోవాలి.
- సరైన క్రమంలో కూర్చుని మాత్రమే చదవాలి.
- పడుకొని గానీ అటూ, ఇటూ తిరుగుతూగానీ చదివితే సమస్యలు తప్పవు.
- కంప్యూటర్‌లో చదివేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. స్ర్కీన్ ఎక్కువ బ్రైట్‌నెస్ ఉండకుండా చూడాలి. ఒక ఫీట్ దూరంగా ఉండాలి.
- కంటి అద్దాలు తీసి చదువవద్దు.
- పండ్లు, పాలు, ఆకు కూరల్లాంటి పౌష్టికాహారం తీసుకోవాలి.
- నిరంతరం చదవకుండా అప్పుడప్పుడు కాస్తా విశ్రాంతి తీసుకోవాలి.
- ప్రతి వ్యక్తికి 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం.

విస్తరిస్తున్న 'బిట్‌కాయిన్' బిజినెస్

›› జిల్లాలో ఇప్పటికే 1700 మంది రిజిస్ట్రేషన్ ›› పెద్దమొత్తంలో పెట్టుబడులు ›› ఆర్బీఐ హెచ్చరికలు బేఖాతరు

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)
మంచిర్యాల జిల్లాలో 'బిట్‌కాయిన్' బిజినెస్ అంతకంతకూ విస్తరిస్తున్నది. పెట్టిన పెట్టుబడి స్వల్ప వ్యవధిలో రెట్టింపవుతుందనే ప్రచారం జోరుగా సాగుతుండడంతో చాలా మంది మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో సుమారు 1700 మంది జిల్లావాసులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం.



● ఇదో డిజిటల్ కరెన్సీ
డిజిటల్ కరెన్సీ, వర్చువల్ కరెన్సీ, క్రిప్టో కరెన్సీ.. పేరేదైనా 'బిట్‌కాయిన్' నాణేలు, నోట్లరూపంలో ఉండదు. ఆన్‌లైన్‌లో బిట్ల రూపంలో ఉంటుంది. మామూలుగా మన నోట్లను ఆర్బీఐ ముద్రిస్తుంది కనుక వాటిపై దాని నియంత్రణ ఉంటుంది. కానీ భౌతిక రూపంలో లేని బిట్‌కాయిన్ కరెన్సీ దేశాల, ప్రభుత్వాల, వ్యవస్థల నియంత్రణలో ఉండదు. కేవలం బైనరీ (సున్నాలు, ఒకట్లు) అంకెల రూపంలో కనిపిస్తుంది. కాగా, బిట్‌కాయిన్ ట్రేడింగ్ అనేది ఒక జూదంలాంటిది. కంటికి కనబడని కరెన్సీని ట్రేడ్ చెయ్యడం, పెట్టుబడి పెట్టడం రిస్కుతో కూడుకున్న పని. బాగా అధ్యయనం చేశాకే దీన్లోకి దిగాలని నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో బిట్‌కాయిన్స్ వినియోగానికి చట్టబద్ధతలేదని ఆర్బీఐ కూడా హెచ్చరిస్తున్నా పలువురు బేఖాతరు చేస్తున్నారు.

● జిల్లాలో అంతకంతకూ విస్తరణ..
ఆన్‌లైన్ బిజినెస్‌లో ఆరితేరిన పలువురు వ్యాపారులు, స్టాక్ ఎక్స్ఛేంజీ బ్రోకర్లు ఈ మొత్తం తతంగాన్ని వెనుకుండి నడిపిస్తున్నారు. ఈ బిజినెస్‌లో లాభాలు బాగా వస్తున్నాయనే ప్రచారం ఒకరి నుంచి ఒకరికి శరవేగంగా పాకుతున్నది. మొదట రూ.1750 చెల్లించి లాగ్ఇన్ కావాల్సి ఉంటుంది. రిజిస్ట్రర్ నంబర్ వస్తుంది. ఒక్క బిట్‌కాయిన్ విలువ ప్రస్తుతానికి 640 అమెరికన్ డాలర్లు పలుకుతున్నది. ఈ విలువ రోజు రోజుకూ పెరుగుతున్నది. ఫలితంగా పలువురు లక్షలాది రూపాయలు కుమ్మరించి, బిట్‌కాయిన్లు కొనుగోలుచేస్తున్నారు. కాగా, ఈ కరెన్సీని నమ్మలేమనీ, ఎప్పుడు కుప్పకూలుతుందో తెలియనందున పెట్టుబడులు శ్రేయస్కరం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్‌లో దాదాపు 15 బిట్‌కాయిన్ స్టార్టప్‌లున్నాయి. జెబ్‌పేతో పాటు యూనోకాయిన్, కాయిన్‌సెక్యూర్, బీటీసీఎక్స్ ఇండియా, థ్రూబిట్, ఫ్లిట్‌పే ..ఇలా ఎన్నో ఎక్స్ఛేంజీలున్నాయి. రోజూ అనేకానేక సంస్థలు పుట్టుకొస్తున్నాయి. వేలెట్‌ను ఏదేనా సంస్థకు అనుసంధానం చేయడం ద్వారా సులువుగా లావాదేవీలు చేస్తున్నారు.

● 1750 కట్టి జాయిన్ అయ్యాను
- రాజేష్, నిరుద్యోగి, మందమర్రి (పేరు మార్చాం)
నేను రూ.1750 కట్టి జాయిన్ అయ్యాను. అదో రష్యన్ కంపెనీ. ఆన్‌లైన్‌లో లాగ్ ఇన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకుంటే మన ఖాతాలో డబ్బు పడుతుంది. రూ. 3,50,000 పెట్టుబడి పెడితే 18వారాల్లో రూ. 7,60,000 వస్తాయి. నేను చేసి పది రోజులైంది. ఇప్పటివరకైతే ఏమీ రాలేదు. ఎదురుచూస్తున్నాను. నా మిత్రులు కూడా చాలా మంది పెట్టుబడులు పెడుతున్నారు.

పంచాయతీలపై దృష్టిపెట్టండి: కలెక్టర్ కర్ణన్

మంచిర్యాల క్రైం, జనవరి2: గ్రామ పంచాయతీలపై దృష్టిపెట్టి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని కలెక్టర్ కర్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని ముందుకుపోవాలన్నారు. వందశాతం బహిరంగ మలవిసర్జన గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలనీ, ప్రభుత్వం పంపినీ చేసిన చెత్త రిక్షాలను వినియోగించుకోవాల న్నారు. గ్రామాల్లో వందశాతం పన్నులు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చూపే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం, ఎంపీపీ, సంబంధిత అధికారులు, ఈఓ పీఆర్, ఆర్‌డీలు పంచాయతీ కార్యదర్శులు ఎస్‌బాపురావు, శేష్ సబ్దర్ అలీ, శ్రీనివాస్, సమ్మిరెడ్డి, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి సబ్‌కలెక్టర్‌గా రాహుల్ రాజ్

మంచిర్యాల క్రైం, జనవరి2: బెల్లంపల్లి సబ్‌కలెక్టర్‌గా పీ ఎస్ రాహుల్ రాజ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాహుల్‌రాజ్ 2014 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. హైదరాబాద్‌కు చెందిన ఈయన జేఎన్‌టీయూ నుంచి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ లో ఇంజినీరింగ్ పూర్తిచేశారు. తన రెండో ప్రయత్నంలో సివిల్స్ సాధించారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆయనను బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా నియమించడంతో త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా, ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఆసిఫాబాద్ కేంద్రంగా సబ్‌కలెక్టర్ పోస్టు ఉండేది. నాలుగు జిల్లాలుగా ఏర్పాటయ్యాక ఆ పోస్టు రద్దయింది. ఆసిఫాబాద్ కేంద్రంగా ఏకంగా జిల్లా ఏర్పడింది. తాజాగా బెల్లంపల్లి కేంద్రంగా సబ్‌కలెక్టర్ పోస్టును మంజూరు చేయడంపై అధికార, ఉద్యోగ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

జిల్లాలో ఫోరెన్సిక్ ల్యాబ్

›› ఏడు నెలల్లో ఏర్పాటు ›› రూ.50 లక్షల కేటాయింపు ›› కేసుల దర్యాప్తు ఇక వేగవంతం

మంచిర్యాల క్రైం, జనవరి 2: జిల్లాకు ఫోరెన్సిక్ ల్యాబ్‌ను మంజూరైంది. ఈమేరకు రాష్ట్రసర్కారు రూ.50 లక్షలు కేటాయించింది. అందుబాటులో ఉన్న భవనాల్లో ఏడు నెలల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ప్రస్తుతానికి సిరాలజీ, టాక్సాలజీ విభాగాలు అందుబాటులోకి రానున్నాయి.

● నేర పరిశోధన వేగవంతం..
జిల్లాలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటు ద్వారా నేర పరిశోధన వేగవంతం కానుంది. గతంలో హత్యలు, ఆత్మహత్యలు, లైంగికదాడులు, దొంగతనాలు జరిగినప్పుడు బాధితులు, నిందితుల వేలిముద్రలు, రక్తపు మరకలతో పాటు మృతులకు సంబంధించి పోస్టుమార్టం అనంతరం వివిధ అవయవాలను హైదరాబాద్ పంపాల్సి వచ్చేది. రాష్ట్రవ్యాప్తంగా నమూనాలన్నీ హైదరాబాద్‌లోనే విశ్లేషించాల్సి రావడంతో రిపోర్టులు వచ్చేసరికి ఒక్కోసారి నెలలు గడిచిపోయేవి. దీంతో ఆయా కేసుల దర్యాప్తు ముందుకుసాగేది కాదు. హత్యలు, ఆత్మహత్యలకు సంబంధించి పోస్టుమార్టం నివేదికే అత్యంత కీలకం. రామగుండం కేంద్రంగా కమిషనరేట్ ఏర్పాటుచేసిన ప్రభుత్వం, ఇక్కడ ఫోరెన్సిక్ ల్యాబ్ లేకపోవడం వల్ల కేసుల దర్యాప్తు నత్తనడకన సాగుతుందనే విషయాన్ని గుర్తించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.

● రెండు విభాగాలు..
జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేయనున్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో సీరాలజీ, టాక్సాలజీ విభాగాలుంటాయి. సీరాలజీ ద్వారా రక్తనమూనాలను, టాక్సాలజీ ద్వారా వివిధ శరీర అవయవాలను విశ్లేషిస్తారు. తద్వారా ఒక వ్యక్తి ఏ రకంగా మరణించినదీ తెలుసుకోవచ్చు. ఇందుకోసం ల్యాబ్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బందిని నియమించనున్నారు.

● అందుబాటులోకి లైవ్ స్కానర్



డీసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన లైవ్ స్కానర్

జిల్లాకేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో ఇప్పటికే అధునాతన లైవ్ స్కానర్‌ను ఏర్పాటుచేశారు. సుమారు రూ. 8 లక్షల విలువ చేసే ఈ యంత్రాన్ని ప్రత్యేకంగా రష్యా నుంచి తెప్పించారు. దేశంలోనే ఇది మొదటిదని పోలీస్ అధికారులు చెబుతున్నారు. 2007 నుంచి దొంగతనాలకు పాల్పడిన వారి వేలు ముద్రలను ఆన్‌లైన్ ద్వారా ఇందులో పొందుపరుస్తున్నారు. తద్వారా దేశంలో ఎక్కడైనా దొంగతనాలు, ఇతరత్రా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా ఘటనాస్థలంలో లభించిన వేలి ముద్రలను ఈ వేలిముద్రలతో పోల్చి చూడడం ద్వారా నేరస్థులను గుర్తించే వీలుంటుంది. త్వరలోనే ప్రతి మండలంలోనూ లైవ్ స్కానర్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని పోలీస్ వర్గాల ద్వారా తెలిసింది.

● దర్యాప్తు వేగవంతం:
-విక్రంజీత్ దుగ్గల్, పోలీస్ కమిషనర్, రామగుండం



ప్రభుత్వం కమిషనరేట్ పరిధిలో ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటుకు నిర్ణయించింది. మంచిర్యాలలో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల కేసుల దర్యాప్తు వేగవంతమవుతుంది. తద్వారా నేరస్థులకు శిక్ష పడడమే కాకుండా బాధితులకు న్యాయం జరుగుతుంది. ఏడు నెలల్లో ల్యాబ్‌ను పూర్తిచేసేలా అన్ని చర్యలూ తీసుకుంటాం.

● నేరస్థులను సులువుగా పట్టుకోవచ్చు..
-డీసీపీ వేణు గోపాల్‌రావు
గతంలో నేరస్థులను పట్టుకునేందుకు ఘటనాస్థలిలో లభించిన వేలిముద్రలతో ఆయా పోలీస్‌స్టేషన్‌లో రికార్డు చేసిన వేలిముద్రలను పోల్చిచూడాల్సి వచ్చేది. ఇది ఎంతో కష్టమైన పని. కానీ లైవ్ స్కానర్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న నేరస్థుల వేలి ముద్రలను పొందుపరిచి, అవసరమున్నప్పుడు సులభంగా గుర్తించవచ్చు. ప్రస్తుతం జిల్లాలో లైవ్‌స్కానర్ అందుబాటులోకి వచ్చింది. అలాగే జిల్లా కేంద్రానికి ఫోరెన్సిక్ ల్యాబ్ మంజూరైంది. ఫలితంగా కేసుల దర్యాప్తు వేగవంతమవుతుంది.

నేటి నుంచి గ్రామ సభలు

లక్షెట్టిపేట, జనవరి2: లక్షెట్టిపేట మండలం లోని 17 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 3 నుంచి 12 వరకు ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల యందు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాంప్రసాద్ తెలిపారు. 3న చందారం, బల్రావ్‌పేట, 4న దౌడపెల్లి ఎల్లారం, 5న గుల్లకోట, జెండ వెంకటాపూర్, 6న ఇటిక్యాల, లక్ష్మిపూర్, 8న లక్షెట్టిపేట, మోదెల, 9న పాత కొమ్ముగూడెం, పోతపెల్లి, 10న రంగపేట, తిమ్మాపూర్, 11న ఊత్కూర్, వెంకట్రావ్‌పేట, 12న కొత్తూర్‌లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు పలు శాఖల అధికారులంతా హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.

అవీ ఇవీ..

'ఎస్సీ, ఎస్టీ చట్టం దుర్వినియోగం'

మంచిర్యాల క్రైం, జనవరి2: నెన్నెల మండలానికి చెందిన మహేష్ బోయ కులస్థుడైనప్పటికి ఎస్సీ, ఎస్టీ సర్టిఫికెట్‌ను తీసుకొని ఆ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని, అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అద్యక్షుడు గడ్డం సాంబమూర్తిగౌడ్, గడ్డం శ్రీనివాస్‌గౌడ్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కులం కాకున్నప్పటికీ నెన్నెల తహసీల్దార్, వీఆర్ఓలు ఏ విధమైన విచారణ చేయకుండా అఫిడవిట్ లేకుండానే నిర్లక్ష్యంగా సర్టిఫికెట్ జారీ చేశారని ఆరోపించారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

దండేపల్లి, జనవరి2: దండేపల్లి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఈనెల 04 గురువారం రోజున మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో సమావేశ మందిరంలోని సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చించి, అభివృద్ది కోసం చేపట్టే పనుల పై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండల వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల మండల అధికారులు, సిబ్బంది సకాలంలో హజరు కావాలన్నారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మంచిర్యాల క్రైం, జనవరి2: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా విద్యాధికారి రవికాంత్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి 70 సంవత్సరాలుగా సంఘం విద్యాభివృద్దికి , ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమం దాసరి శ్రీనివాస్, సంఘం నాయకులు సుమన్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

మంచిర్యాల క్రైం, జనవరి2: మంచిర్యాల పట్టణంలోని సాయికుంటలో మంచిర్యాల ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాల శిభిరం మంగళవారం నాటికి 4వ రోజుకు చేరుకోగా విద్యార్దులు స్వచ్ఛభారత్‌లో భాగంగా పరిసరాలను శుభ్రపర్చారు. వార్డు కౌన్సిలర్ పడాల రామన్న ఈ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను శుభ్రపర్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరక్షరాస్యులను పారద్రోలాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీధేవి, సతీష్, రాజేష్, ఇంద్రజ, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలని వినతి

మంచిర్యాల రూరల్, జనవరి2: మంచిర్యాల జిల్లాలో గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అఖిల భారత యాదవ మహాసభ ఆద్వర్యంలో జిల్లా పశువైద్యాధికారి ఎల్లన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందంయాదవ్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 4,216 యూనిట్లను మాత్రమే గొర్రెల పథకంలో లబ్ధిదారులకు అందించారని పేర్కొన్నారు. మిగతా లబ్ధిదారులందరికీ గొర్రెల యూనిట్లను వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లాలో చనిపోయిన గొర్రెలకు ఇన్సురెన్స్ వర్తింపజేసి వాటి స్థానంలో నూతన గొర్రెలను కొనుగోలు చేసి అందించాలన్నారు. గొర్రెల మేతకు సంబంధించిన ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల సొసైటీ చైర్మన్ రెంకల హనుమాండ్లు, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం సతీష్‌యాదవ్, కార్యదర్శి అల్లంల నాగయ్యయాదవ్, మండల ఉపాధ్యక్షులు లింగన్నయాదవ్, రవియాదవ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



పశువైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న అఖిల భారత యాదవసంఘం సభ్యులు

'పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి'

దండేపల్లి, జనవరి2: గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక శాఖ నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దండేపల్లి పశు వైద్యధికారి డాక్టర్ కిషోర్ సూచించారు. దండేపల్లి మండలంలోని వెల్గనూర్, కాసిపేట గ్రామాలో మంగళవారం పశువులకు గాలికుంటు నివారణ టికాలను వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో వచ్చే వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మూగ జీవలకు తప్పని సరిగా గాలికుంటు నివారణ టికాలను వేయించాలన్నారు. గ్రామాల్లో 633 గాలికుంటు నివారణ టికాలను పశువులకు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు లింగాల తిరుపతి, అంబడిపెల్లి శ్రీలత-రవీందర్ ఇప్ప భూమయ్య, సిబ్బంది అంజిమ్, విజయలక్ష్మి, తిరుపతి, సంతోష్, ఇబ్రహీం ఉన్నారు.

'భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి'



మాట్లాడుతున్న మేకల రామయ్య

మంచిర్యాల క్రైం, జనవరి2: మంచిర్యాల పట్టణంలో ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మేకల రామయ్య అన్నారు. మంగళవారం తిలక్ నగర్‌లోని 345 సర్వే నెంబర్‌లో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భూ పోరాటంలో భాగంగా నిరుపేదలు ప్రభుత్వం ఇంటి స్థలం కోసం వంద గజాల భూమిని ఇవ్వాలంటూ గుడిసెలు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నియంతృత్వ దోరణితో భూ పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, నాయకులు కొండపర్తి శంకర్, జాడి దేవరాజు, సింగిరెడ్డి తిరుపతి, సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శివాలయ ఉత్తర ద్వార దర్శనం

మంచిర్యాల అర్బన్, జనవరి2: మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో శివపార్వతుల ఆలయ ఉత్తర ద్వార దర్శనం మంగళవారం స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు చేయడంతో ప్రారంభం అయింది. ఈ నెల 29న విష్ణు భగవానుడి ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం జరిగిన సందర్భంగా మంగళవారం పౌర్ణమి రోజున శివాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శనం చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఉదయం 5గంటలకే ఉత్తర ద్వారం ద్వారా ధర్శనం చేసుకోగా వందలాది భక్తులు మధ్యాహ్నం వరకు ధర్శన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సిరిపురం శ్రీనివాస్, ధర్మకర్త మండలి సభ్యులు ఎమ్మెల్యే దంపతులు, పూజాలు భక్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పూజలు

'రైతు బాంధవుడు సీఎం కేసీఆర్'

దండేపల్లి జనవరి2: తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయరంగాన్ని మరింత అభివృద్ది చేసేందుకుగాను, రైతు సంక్షేమం కోసం నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్న రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని దండేపల్లి ఎంపీపీ గోళ్ల మంజుల, టీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గుండ రవీందర్ అన్నారు. జనవరి 1 నుంచి వ్యవసాయానికి 24 గంటల నిరంతరం విద్యుత్ సరఫర చేయడం పట్ల దండేపల్లిలో మంగళవారం అధికార పార్టీ నాయకులు, రైతులు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గుండ రవీందర్ ఇంటి వద్ద ఉన్న సిఎం కేసిఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడం ఆనందంగా ఉందన్నారు. అన్నదాత సంక్షేమానికి కోసం దేశంలో ఏపార్టీ చేయని విధంగా రైతుల పంటల సాగు కోసం 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా రైతులు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతాజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచు కిషన్‌నాయక్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు కట్ల వెంకటేష్, రైతు సమన్వయ కమిటి డైరెక్టరు బొమ్మెన మహేష్, నాయకులు సత్తన్న, రాజమల్లు, శంకరయ్య, ఈశ్వర్‌నాయక్, గంగన్న శ్రీనివాస్, సత్యం, బాపన్న, రైతులు తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్లకు ఎలక్ట్రానిక్ తూకాల అందజేత

జన్నారం, జనవరి2: మండలంలోని రేషన్ డీలర్లకు సోమవారం ఎలక్ట్రానిక్ తూకాలను తహసీల్దార్ మనోహర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 23 మంది రేషన్ డీలర్లు ఉన్నారని, 23 ఎలక్ట్రానిక్ తూకాలు అందజేసినట్లు తెలిపారు. గతంలో తూకంలో మోసం జరుగుతుందన్న ఆరోపణలకు తావివ్వకుండా ప్రభుత్వం ఈ తూకాలను అందజేసిందని అన్నారు.

ఎలక్ట్రానిక్ తూకంలో జీరోను చూసుకొని సరుకులను తూకం వేస్తారని అన్నారు. ప్రతీ వినియోగదారుడు గమనించి సరుకులు కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు సాగర్‌రావు, శ్రీనివాస్, రమేష్, శ్రీధర్, సతీష్, లింగన్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



తూకాలు అందజేస్తున్న తహసీల్దార్

వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

మంచిర్యాల టౌన్, జనవరి2: వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ వైద్య, ప్రజారోగ్యశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ కార్మిక విభాగం అనుబంధ సంఘానికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానంలో కాకుండా ఆరోగ్యశాఖలో శాశ్వత ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లాడి శ్రీనివాస్, అత్తలూరి సతీష్‌లు కోరారు. అలాగే రోగి కళ్యాణ సమితి, ప్రభుత్వ కాంట్రాక్టు, యూరోపియన్ యూనియన్‌లతోపాటు అర్బన్ హెల్త్ సెంటర్‌లలో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంలను అందరినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కనీస వేతనం రూ. 25 వేలు చెల్లించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాధ్యక్షురాలు రాజశ్రీ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మహేశ్వర్‌రెడ్డి, ఆర్ఎస్ పద్మ, ప్రమీల, సంయుక్త కార్యదర్శులు సుశీల, కమలాకర్, ప్రచార కార్యదర్శి ఎం రమేష్ ఉన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

బెల్లంపల్లి

రేపు బెల్లంపల్లికి చాడ వెంకటరెడ్డి రాక

బెల్లంపల్లి టౌన్, జనవరి 2: ఈ నెల 4న పట్టణానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి రానున్నట్లు సీపీఐ పట్టణ కార్యదర్శి మంతెన మల్లేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు జరిగే జిల్లా సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెంకటరెడ్డి హాజరై జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ వ్యూహం, జిల్లా, పట్టణ, మండల మహా సభలు, నూతన కమిటీల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించి తగు నిర్ణయం తీసుకుంటారని మల్లేశ్ తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ, అనుబంధసంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

యువతపైనే దేశ భవిష్యత్తు

- రూ. 40లక్షలతో మల్కెపల్లి అభివృద్ధి కృషి
- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య


మల్కెపల్లి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య


తట్టలో మట్టి ఎత్తుకున్న ఎమ్మెల్యే

కాసిపేట, జనవరి 2 : దేశ భవిష్యత్తు యువ శక్తిపై ఆధారపడి ఉందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని మల్కెపల్లి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన ముఖద్వారా ప్రారంభోత్సవానికి అతిధిగా హాజరై ఆయన మాట్లాడారు. దేశ భవిష్యత్తు, ఆర్థిక ప్రగతి, ప్రజల్లో సామాజిక చైతన్యం తేవడం యువతపైనే ఆధారపడి ఉందన్నారు. అందుకు అన్ని రంగాల్లో ఇలాంటి యువత ముందుంటే ఎలాంటి సమస్యనైన సులువుగా పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. యువత కష్టపడి భారీ కార్యక్రమాన్ని చేపట్టినందుకు యువతను శాలువాతో సత్కరించారు. అలాగే మల్కెపల్లి అభివృద్ధి కోసం రూ. 40 లక్షల నిధులను కేటాయిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడం కోసం ఈ నిధులను ఉపయోగిస్తామన్నారు. మల్కెపెల్లిని నేను దత్తత తీసుకోవడం జరిగింది. గత మూడు సంవత్సరాల్లో చేయని అభివృద్ధిని ఏడాదిలోగా పూర్తి చేసి ఆదర్శగ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. సమాఖ్యపాలనలో మన రాష్ట్రం వివక్షతకు గురైంది. దీంతో అభివృద్ధిలో కుంటు పడింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్, ఒంటరి స్త్రీలకు పెన్షన్, కేసీఆర్ కిట్టు ద్వారా ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది. రైతు సంక్షేమం కోసం 24 గంటల ఉచిత కరెంట్‌ను ఇచ్చి ప్రోత్సహిస్తున్నామన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో అందరు భాగస్వాములై కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోచమ్మ వాడలో రూ. 5 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు నర్సింగం, జడ్పీటీసీ రౌతు సత్తయ్య, సింగిల్ విండో చైర్మన్ వంశీకృష్ణరావు, మల్కెపల్లి సర్పంచ్ ప్రభత్‌రావు, మాజీ ఎంపీపీ సిడాం జంగు, ఎంపీటీసీ మంజుల, ఎంపీడీఓ అబ్దుల్‌హై, టీఆర్ఎస్ మండల కన్వీనర్ రమణారెడ్డి, యూత్ సభ్యులు రమేష్, విద్యాసాగర్, వసంత్, తిరుపతి, దిలీప్, రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

● మిషన్ కాకతీయ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

బెల్లంపల్లి: మండలంలోని బూదాకుర్దు గ్రామంలో మిషన్ కాకతీయలో భాగంగా రూ. 31 లక్షలతో చేపట్టిన చెరువు పనులను మంగళవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ఇప్పటి వరకు మిషన్ కాకతీయలో చేపట్టిన అనేక చెరువుల్లో నీరు పుష్కలంగా నిండి చెరువులు కళకళలాడుతున్నాయన్నారు. దీంతో రైతులు ఆనందంగా పంటలు పండించు కుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సింగం, ఎంపీపీ సుభాష్‌రావు, టీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థినికి ఆర్థిక సాయం


ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

బెల్లంపల్లి, జనవరి 2 : 2017 డిసెంబర్ 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిస్టేడియంలో జరిగిన తెలంగాణ 3వ రాష్ట్ర స్థాయి కరాటే ఎంపిక పోటీల్లో బెల్లంపల్లి మండలంలోని చాకెపల్లి గ్రామానికి చెందిన జాడి సుప్రియ ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ నెల 13,14 తేదీల్లో కలకత్తాలోని ఈడెన్ గార్డెన్ లో జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొననుంది. మంగళవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గోల్డ్ మెడల్ సాధించిన సుప్రియకు బెల్లం పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామానికి చెందిన సుప్రియ కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులందరూ ఆటల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ముమ్ముందు సుప్రియ మరిన్ని మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు.

అందరికీ ఆదర్శం స్వదేష్

- ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు



మందమర్రి,జనవరి2: కిక్‌బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మందమర్రి మండలం మేడారానికి చెందిన స్వదేష్ అందరికి ఆదర్శమని, ఆయన మెడల్ సాధించడం గర్వంగా ఉందని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ప్రశంసించారు. డిసెంబర్ 21న జరిగిన 5 తెలంగాణ కిక్ బాక్సింగ్ పోటీల్లో స్వదేష్ బంగారు పతకం సాధించడం పట్ల మంగళవారం మేడారంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విప్ మాట్లాడుతూ ఒకవైపు విద్యతోపాటు, క్రీడల్లో రాణించడం అంటే మామూలు విషయం కాదని ఆయన తెలిపారు. ఇప్పటికే 9 గోల్డ్ మెడల్‌తో పాటు ఆరు సిల్వర్ మెడల్ సాధించడం అంటే మాములు విషయం కాదన్నారు. స్వదేష్ మందమర్రికి ఒక ఆణిముత్యమని అతనికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. గతంగా ప్రోత్సాహకరిస్తానన్నారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో కూడా ఎంపిక కావడం తప్పక ఆ పోటీల్లో కూడా విజయం సాధిస్తాడని ఆయన పేర్కొన్నారు. స్వదేష్‌కు మంచి భవిష్యత్ ఉందని పాఠశాల విద్యార్థులకు కూడా రోల్ మోడల్ అవుతాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, తల్లిదండ్రులు, టీఆర్ఎస్ జిల్లా పట్టణ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో పోల్స్ తొలగింపు


రెవెన్యూ సిబ్బంది తొలగించిన పోల్స్ ఇవే

బెల్లంపల్లి టౌన్, జనవరి 2: బెల్లంపల్లి పట్టణ శివారులో గల కన్నాలబైపాస్ పక్కన గల సర్వే నెంబర్- 88 లో గల భూమి ప్రభుత్వ భూమి అని ఆ భూమి ఆక్రమణకు గురైందని వాటిని తొలగించాలని తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది అక్కడకు చేరుకొని భూమిపై పాతిన పోల్లను మంగళవారం రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అర్ గోవర్ధన్ , మండల సర్వేయర్ అలోక్‌సింగ్‌ల ఆధ్వర్యంలో ఈ పోల్లను తొలగించారు. ఇది ప్రభుత్వ భూమి అని ఈ భూమి ఎవరికి ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయమై తహసీల్దార్ కె సురేశ్ నుయ వివరణ కోరగా సర్వే నెంబర్- 88 లో 20 గుంటల ప్రభుత్వ స్థలం ఉందని ఇది ఎవరికి ఇవ్వలేదని తెలిపారు. రైల్వేగేటుదారి కోసం కేటాయించిన స్థలమని తహసీల్దార్ సురేశ్ తెలిపారు.

[redacted] అవీ ఇవీ...

దోమతెరలు పంపిణీ

నెన్నెల, జనవరి 2: నెన్నెల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం పిల్లలకు మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రాహీం, స్థానిక సర్పంచ్ అస్మాలు మంగళవారం దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దోమల వల్ల పలు వ్యాధులు సోకుతాయని..పిల్లలు ముందుజాగ్రత్తగా దోమకాటుకు గురికాకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఓ పద్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నందులపల్లిలో పశువైద్య శిబిరం

నెన్నెల, జనవరి 2: మండలంలోని నందులపల్లిలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. నెన్నెల పశువైద్యాధికారి డాక్టర్ దిలీప్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా రైతులు, పశుపెంపకం దారులకు గాలికుంటు వ్యాధిపై డాక్టర్ అవగాహన కల్పించారు. గాలికుంటు వ్యాధి సోకితే పశువులు నీరసించి పోతాయని, పాడి పశువుల్లో పాల దిగుబడి తగ్గుతుందని చెప్పారు. ఒక్కో సారి మరణాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు. ముందు జాగ్రత్త చర్యలు చేపడితే గాలికుంటు వ్యాధిని సమర్థవంతంగా నివారించవచ్చని పేర్కొన్నారు. నందులపల్లిలో 452 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

కాసిపేట, జనవరి2: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉన్న అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మంగళవారం మల్కెపల్లిలో టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసమావేశంలో టీ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి ప్రేంరావు, జడ్పీటీసీ రౌతు సత్తయ్య, సింగిల్ విండో చైర్మన్ వంశీకృష్ణరావు, టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిడాం శంకర్ లక్ష్మణ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చిన్నారులను గుర్తించాలి

భీమిని, జనవరి 2 : భీమిని, కన్నెపల్లి మండలాల్లోని గ్రామాల్లో జీరో నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులందరినీ గుర్తించి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వైద్యుడు అనీష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు నరేష్ గుప్తా, హెల్త్ సూపర్ వైజర్ భారతి, హెల్త్ అసిస్టెంట్ ఉమాశంకర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వయో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గంట్ల మాధవ రెడ్డి

భీమారం, జనవరి2: మండలంలోని వయో వృద్ధుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షుడిగా భీమారం మండల కేంద్రానికి చెందిన గంట్ల మాధవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి రాజలింగు తెలిపారు. 60 సంవత్సరాల పై బడిన వృద్ధులకు సీనియర్ సిటీజన్ సౌకర్యాల్లో భాగంగా రైల్వే, బస్సు ప్రయాణాల్లో రాయితీ, వైద్య సదుపాయాల కల్పనలో రాయితీ కోసం వయోవృద్ధులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొలిశెట్టి రాజలింగుతో పాటు పానుగంటి పోశయ్య జిల్లా ఉపాధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

అవీ ఇవీ..

పాఠశాలల తనిఖీ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ జగన్

కోటపల్లి, జనవరి 2: మండలంలోని భావనపల్లి, షెట్‌పల్లి, మల్లంపేట, పాఠశాలలతో పాటు కోటపల్లిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంఈవో జగన్ పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యతపై ఆరా తీశారు. వంట షెడ్డు ప్రాంతంలో పారిశుధ్యం పాటించాలని వంట ఏజెన్సి మహిళలకు సూచించారు. ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కొనసాగుతున్న గ్రాండ్ టెస్ట్‌ను పరిశీలించి పరీక్షల తీరు, సెలబస్‌పై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భీమారం,జనవరి 2: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (టీయూటీఎఫ్) నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రేంరావు మంగళవారం జైపూర్‌లోని ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు టీయూటీఎఫ్ అవిరల కృషి చేస్తుందన్నారు. కొత్త సర్వీస్ నిబంధనలతో కూడిన పదోన్నతులు త్వరలోనే వెలువడుతాయన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, కొత్త పీఆర్‌సీ అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న రవీందర్, కార్యదర్శులు దుర్గయ్య, సుదర్శన్, శంకర్, నాయకులు భానయ్య, సారంగపాని, విఠల్, రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేతకాని గ్రామ యూత్ కమిటీ ఎన్నిక

భీమారం, జనవరి2: భీమారం మండలం కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ నేతకాని హక్కుల పోరాట సమితి నూతన యూత్ కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం అశోక్ తెలిపారు. తమ సామాజిక వర్గాన్ని సంఘటితం చేయడంలో యువకులదే కీలక పాత్ర అని ఆయన అన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఆకుదారి యాదగిరి, ఉపాధ్యక్షుడిగా ఆకుదారి సాగర్, దుర్గం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా షెగ్గెం సం దీప్, కార్యదర్శిగా ఆనంద్, కోశాధికారిగా ప్రవీణ్, సలహాదారుగా సంజీవ్‌లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్‌తో పాటు వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్కే నేత, కోట శ్రీరాములు, తిరుపతి, శంకర్, మాడెం శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మందమర్రికి కృషి చేయాలి

- తడి, పొడిచెత్త వేర్వేరుగా సేకరించాలి
- మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య

మందమర్రి, జనవరి 2: స్వచ్ఛ మందమర్రికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. సమ్మయ్య పేర్కొన్నారు. తడి, పొడిచెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. మంగళవారం మందమర్రి పట్టణంలో మున్సిపల్ సిబ్బంది విద్యార్థులచే స్వచ్ఛసర్వేక్షణ్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ మార్కెట్‌సెంటర్ నుంచి ఆయా కాలనీలు, వార్డుల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. వార్డుల వారిగా గృహాల నుంచి వచ్చేటటువంటి పొడి, తడిచెత్తను డబ్బాల్లో సేకరించి ట్రాలీల ద్వారా చెత్త డంప్‌యార్డులకు తరలిస్తామన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రజల్లో చెత్త సేకరణపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛసర్వేక్షణ్ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మందమర్రి మార్కెట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, విద్యార్థులు

'రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి'



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మందమర్రి రూరల్, జనవరి 2 : మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని మున్సిపల్ వర్కర్స్, అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు యాకుబ్, జిల్లా కార్యదర్శి రాజలింగు అన్నారు. మంగళవారం మున్సిపల్ పాలిటి కార్యాలయం ఆవరణలో మహా సభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6,7 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య పార్కులో ఈ మహాసభలు జరుగుతాయని, ఈ సభలకు ముఖ్య అతిథులుగా ప్రజానౌక గద్దర్, సీఐటీయూసీ నాయకులు సాయిబాబు, బాస్కర్, చుక్క రాములు హాజరై ప్రసంగిస్తారని వారు తెలిపారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు, స్థానిక సంస్థల పరిరక్షణ, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై చర్చలు జరిపి తీర్మాణించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు మంచిర్యాల జిల్లాలోని, మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాజలింగు, గట్టయ్య, లక్ష్మి, స్వరూప, వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆశయంతో ఎదిగి లక్ష్యం సాధించాలి



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్సై వెంకన్న

కోటపల్లి, జనవరి 2 : విద్యార్థులంతా ఆశయంతో ఎదిగి అనుకున్న లక్షాన్ని సాధించాలని ఎస్సై వెంకన్న అన్నారు. మంగళవారం కోటపల్లి గిరిజన బాలికల పాఠశాలలో చెన్నూర్ పట్టణానికి చెందిన వ్యాపారవెత్త ఓ ప్రకాష్ గిల్డా, ఆయన సతీమణి సవిత గిల్డాలు వారి తండ్రి బన్సీలాల్ గిల్డా జ్ఞాపకార్థం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై వెంకన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నారని వారికి సేవ చేయడం మహాభాగ్యమన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని కోరారు. ఉన్నత చదువులతో ఉద్యోగాలు పొంది సమాజ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. విద్యార్థులు చలి నుంచి తట్టుకునేందుకు ఈ దుప్పట్లు అందించడం సంతోషకరమని, సేవా భావంతోనే ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటారన్నారు. అనంతరం పాఠశాలలోని 4, 5 తరగతులకు చెందిన 78 మంది విద్యార్థులకు దాతలు దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మ్యాట్రిన్ సుమలత, వ్యాపారవెత్త దుర్గా శంకర్ సోమాని, ఉపాధ్యాయుడు బాలకృష్ణ, టీఆర్ఎస్ మండల నాయకులు నీల మనోహర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే టీమాస్ ఫోరం లక్ష్యం

- జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ దుర్గం గోపాల్

మందమర్రి, జనవరి 2 : జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారమే టీమాస్ ఫోరం లక్ష్యమని ఆ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ దుర్గం గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ మారుతినగర్‌లో నిర్వహించిన టీమాస్‌ఫోరం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు సంబంధించినటువంటి సామాజిక, ఆర్థిక స్థానిక సమస్యలను తెలుసుకోవాలన్నారు. దాదాపు వారం రోజుల పాటు ఫోరం సభ్యులు పట్టణ, గ్రామాలకు వెళ్లి 11, 12తేదీల లోపు గ్రామాల నుంచి వచ్చిన సమస్యలను స్థానిక ప్రజా ప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. టీమాస్ సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీమాస్ ఫోరం జిల్లా పట్టణ నాయకులు రాజలింగు, ఎండీ జలాలోద్దీన్, కె. బుచ్చయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

మందమర్రి రూరల్, జనవరి 2: ప్రజా సమస్యలను పర్కిరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక షిర్కే కాలనీల్లో ఇంటింటికి బీఎస్పీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో నల్ల ధనాన్ని వెలికి తీస్తానని చెప్పిన బీజేపీ ఇప్పుడు మాట మార్చి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో పేదలకు డబుల్ బెడ్ రూం నిర్మిస్తామని చెప్పిన నాయకులు కాలయాపన చేస్తున్నారన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతూ కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు. బహుజన సమాజ్ పార్టీ బలోపేతం కోసం విరాళాలు అందజేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు శ్రీనివాస్, వినయ్, రాజేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్సై

భీమారం, జనవరి2 : శాంతి భద్రతల పరిరక్షించేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారని ప్రజలు వారికి సహకరించాలని ఎస్సై రాజిరెడ్డి అన్నారు. మంగళవారం బూరుగుపల్లిలో జనమైత్రి పోలీస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజలతో చర్చించారు. గ్రామంలో ఎవరైనా గుడుంబా విక్రయించినా, దొంగతనాలకు పాల్పడిన పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. గుడుంబా తయారీని మానేసిన 8 కుటుంబాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి ఉపాధి కల్పించేందకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజిరెడ్డితో పాటు హెడ్‌కానిస్టేబుల్ సత్తయ్య, కానిస్టేబుల్ సంపత్ సిబ్బంది పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 5, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్X వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆసిఫాబాద్‌లో మరో ఐటీడీఏ?

▸ అడవి బిడ్డల విజ్ఞప్తిని పరిశీలిస్తున్న ప్రభుత్వం ▸ ఆమోదిస్తే తీరనున్న గిరిజనుల కష్టాలు

ఉట్నూర్, జనవరి 2: ఆసిఫాబాద్ కేంద్రంగా మరో ఐటీడీఏ ఏర్పాటుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. తూర్పు ప్రాంతంలో ఉన్న గిరిజనులకు ఐటీడీఏ అందుబాటులోకి వచ్చేలా కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రెండో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉట్నూర్‌లో ఉన్న ఐటీడీఏ ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల గిరిజనులకు సుదూరమైంది. దీంతో ఐటీడీఏ ద్వారా అమలు చేసే సంక్షేమ పథకాలు సరిగా అందడం లేదనేది కొంత మంది అడవి బిడ్డల భావన. మరో ఐటీడీఏను ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని ఇటీవల ఉట్నూర్‌కు వచ్చిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి అడవి బిడ్డలు తీసుకువెళ్లారు. ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలను ఉట్నూర్ ఐటీడీఏలో, మంచిర్యాల, కుమరం భీం జిల్లాల గిరిజనులను నూతనంగా ఏర్పాటు చేసే ఐటీడీఏ పరిధిలో చేర్చాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం ఉట్నూర్ ఐటీడీఏకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, మంచిర్యాల కలెక్టర్ ఇన్‌చార్జి పీవోగా కొనసాగుతున్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కలిపి 73 పోస్టులు మంజూరయ్యాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 4.95 లక్షల మంది గిరిజనులు ఉండగా సంక్షేమ పథకాలను ఉట్నూర్ ఐటీడీఏ ద్వారా అందిస్తున్నారు. నూతన ఆదిలాబాద్ జిల్లాలో 2.24 లక్షలు, కుమరం భీం జిల్లాలో 1.33 లక్షలు, నిర్మల్ జిల్లాలో 80 వేలు, మంచిర్యాల జిల్లాలో 56 వేల మంది గిరిజనులు ఉన్నారు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలకు ఐటీడీఏ ఆసిఫాబాద్ కేంద్రం కానుంది. నిర్మల్, ఆదిలాబాద్‌లకు ఉట్నూర్ ఐటీడీఏ కేంద్రం కానుంది. ఆసిఫాబాద్


ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయం


గిరిజనులతో సమావేశమైన సీఎస్ (ఫైల్)

ఐటీడీఏ పరిధిలో 21 మండలాలు వస్తాయి. అందులో జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ పూర్తి ఏజెన్సీ మండలాలు కాగా మిగిలినవి పాక్షికంగా ఉంటాయి. అదే విధంగా ఉట్నూర్ ఐటీడీఏ పరిధి తగ్గిపోతుంది. ఉట్నూర్ ఐటీడీఏ పరిధి 18 మండలాలకు పరిమితం కానుంది. ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ, సిరికొండ పూర్తి ఏజెన్సీ మండలాలు కాగా మిగతావి పాక్షిక ఏజెన్సీ మండలాలు.

రెగ్యులర్ పీవో లేక ఇక్కట్లు

ఉమ్మడి జిల్లాను నాలుగు జిల్లాలుగా విభజించడంతో పాటు మంచిర్యాల కలెక్టర్‌ను 2016 అక్టోబర్ నుంచి ఉట్నూర్ ఐటీడీఏకు ఇన్‌చార్జి పీవోగా నియమించారు. రెగ్యులర్ పీవో లేకపోవడంతో గిరిజనులు తమ సమస్యలను నేరుగా చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ పీవో నేరుగా చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది.

విధులను నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై చర్యలు తీసుకోనే అవకాశం ఉంది. గెజిటెడ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలి. నిధులు వ్యయం చేయడంతో పాటు మంజూరు చేయడంలోను కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయాలు చేపట్టవచ్చు. కానీ పూర్తిస్థాయి పీవో లేకపోవడంతో సంక్షేమ ఫలాలు సక్రమంగా అందడం లేదని పలువురు గిరిజనులు వాపోతున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు నెన్నెల పీడీ ఎంపిక


ప్రశంసా పత్రాలతో ఫిజికల్ డైరెక్టర్ గోపాల్

నెన్నెల, జనవరి2: నెన్నెల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సిరంగి గోపాల్ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల బెల్లంపల్లిలో నిర్వహించిన 5వ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఆఫ్ తెలంగాణ పోటీల్లో గోపాల్ మూడు విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఆల్‌రౌండర్‌గా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో షాట్‌పుట్‌లో స్వర్ణ పతకం, లాంగ్‌జంప్, డిస్కస్ త్రో విభాగాల్లో రజత పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 15 నుంచి 21 వరకు బెంగుళూరులో నిర్వహించే జాతీయ స్థాయిపోటీల్లో ఆయన పాల్గొంటారు. నేషనల్స్‌కు ఎంపికైన గోపాల్‌ను ఎంపీపీ గడ్డం కళ్యాణి, జడ్పీటీసీ కొడిపె భారతి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ ఇబ్రాహీం, సర్పంచ్ అస్మా, ఎంఈవో శ్రీధర్‌స్వామి, ఎస్సై బి. చందర్, ఎన్‌చార్జి హెచ్‌ఎం పద్మలు అభినందించారు. జాతీయ పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

గంగాజలం కోసం తరలిన కేస్లాపూర్ మెస్రం వంశీయులు

సిర్పూర్(యు), జనవరి 2: ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ జాతర పూజ కోసం మెస్రం వంశీయులు గోదావరి నదికి తరలి వెళ్తున్నారు. మంగళవారం మండలంలోని పుల్లారా గ్రామం నుంచి గంగాజలం కోసం భారీగా తరలివెళ్లారు. సోమవారం రాత్రి పుల్లారాలో బస చేశారు. ఈ సందర్భంగా ఆదివాసులు గంగాజలం కోసం తీసుకోవాల్సిన కలశంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం రాత్రి లింగాపూర్ మండలంలో బస చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కటోడ మెస్రం హన్మంతరావు, కోశారావు, మెస్రం ధర్మారావు, మెస్రం తిరుపతి, ఆత్రం భగవంతరావు, శేకు, ఆత్రం లింబారావు, మెస్రం మోతీరాం పాల్గొన్నారు.

ఎంఎన్X సీ బిల్లు వద్దే వద్దు!

▸ జాతీయ వైద్య కమిషన్X బిల్లుకు వ్యతిరేకంగా ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యుల ఆందోళన

▸ 12 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేత

మంచిర్యాల టౌన్, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ) బిల్లుకు నిరసనగా వైద్యులు ఆందోళనబాట పట్టారు. బిల్లును వ్యతిరేకిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు 12 గంటల పాటు వైద్యశాలలు మూసివేసి బ్లాక్‌డే నిర్వహించారు. కేవలం అత్యవసర సేవలు మాత్రమే అందించారు. వైద్యులు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు జిల్లా కెమిస్ట్, డ్రగిస్ట్ అసోసియేషన్‌తో పాటు మెడికల్ రిప్రజెంటేటివ్, ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులు సంపూర్ణ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ ఊరేగింపు నిర్వహించి, తమ నిరసనను తెలియజేశారు. అనంతరం ఎన్‌ఎంసీ బిల్లును రద్దు చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎంసీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ సురేందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు.


కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఐఎంఏ సభ్యులు

ఈసందర్భంగా ఐఎంఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్‌లు సుఖబోగి వెంకటేశ్వర్లు, రామ్మూర్తిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ వైద్య కమీషన్ బిల్లు దేశంలోని ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ఉందన్నారు. బిల్లు పార్లమెంటులో పాసైతే ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో ఇష్టారీతిన వైద్య కోర్సుల ఫీజుల పెంచే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే వైద్య కోర్సుల ఫీజులు ఆకాశాన్నంటుతుండగా ఎన్‌ఎంసీ బిల్లు కారణంగా పేద, మధ్య తరగతి విద్యార్థులు మెడికల్ చదువులు చదివే పరిస్థితులు ఉండవన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు ఎన్.మల్లేష్, రమణ, రాఘవరావు, రవిప్రసాద్, నర్సయ్య, అన్నపూర్ణ, పద్మ, స్వరూప, రఘునందన్, కౌటం కుమారస్వామి, శరత్‌బాబు, మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తొగరు సుధాకర్, రాజేందర్, రిప్రజెంటేటివ్ అధ్యక్షులు రాజబాపురెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు.

సీఐఎల్ సీఎండీ పదవికి శ్రీధర్ దరఖాస్తుకు గ్రీన్‌సిగ్నల్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: సీఐఎల్ సీఎండీ పదవికి దరఖాస్తు చేసుకున్న శ్రీధర్‌కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 1997 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఎన్.శ్రీధర్ ప్రస్తుతం సింగరేణి సీఎండీగా పని చేస్తున్నారు. ఆయన ప్రస్తుతం ఖాళీగా ఉన్న కోల్ ఇండియా సీఎండీ పదవికి దరఖాస్తు చేసుకున్నారు. సింగరేణిలో 2017 డిసెంబర్ 31తో ఆయన పదవి కాలం ముగిసింది. దీంతో సింగరేణి సీఎండీ శ్రీధర్ కోల్‌ఇండియాకు చేసుకున్న దరఖాస్తుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ లేఖ పంపింది.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

» ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్

శ్రీరాంపూర్; జనవరి2: ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమల్లో కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం శ్రీరాంపూర్‌లో కాంట్రాక్టు కార్మికుల సదస్సులో ఆయన మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులు చేసే పనిని కాంట్రాక్టు కార్మికులు చేస్తున్నారన్నారు. సింగరేణిలో 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు చేసే పనిని గతంలో పర్మినెంట్ కార్మికులు చేసేవారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులతో పనిచేయిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. 2016 అక్టోబర్‌లో సుప్రీంకోర్టు ఒకే పరిశ్రమలో రెండు రకాల వేతనాలు ఉండరాదని పేర్కొందన్నారు. శ్రమదోపిడీ బానిస విధానం అవుతుందని తీర్పు ఇచ్చిందని శ్రీనివాస్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదన్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. టీఆర్ఎస్ నాయకులు ఎన్నికల సమయంలో పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్, సమాన పనికి సమాన వేతనం కోసం ఐఎఫ్‌టీయూతో మరిన్ని సంఘాలు ఈ నెల 29న అఖిల భారత సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్రహ్మానందం, డివిజన్ నాయకులు నర్సయ్య, శంకర్, యాదగిరి, పోశం, నూనె రమేష్, రాజం, రాజేందర్, రాజకళ, శోభ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్

‘ఉద్యోగులు పనితీరును మెరుగుపర్చుకోవాలి’



సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న జీఎం సుభాని

శ్రీరాంపూర్, జనవరి2: ఉద్యోగులు తమ పనితీరు మెరుగు పర్చుకోవాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. మంగళవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని వివిధ అధికారుల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జీఎం సుభాని మాట్లాడుతూ సివిల్ పనులు అసంపూర్తిగా ఉండటం సరికాదన్నారు. వెంటనే ఆయా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛపక్వాడ లాంటి కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థ కూడా వీటిని అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యాలయాలను ప్రతి ఒక్క అధికారి శుభ్రంగా ఉంచుకోవాలని, పనికి రాని ఫైళ్లను తీసి వేయాలని ఆదేశించారు. వైరింగ్, , ఫ్లోరింగ్ తదితర పనులు వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టూ జీఎం సత్యనారాయణ, డీవైజీఎం పర్సనల్ చిత్తరంజన్ కుమార్, డీవైజీఎం సివిల్ శ్రీనివాసరావు, ఎస్ఈ రామకృష్ణ, కృష్ణారెడ్డి, పీఎం తుకారం, అనిల్‌కుమార్, ఉదయ్‌మోహన్, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికులకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 2: ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కార్మికులను అధికారులు, తోటి కార్మికులు సన్మానించారు. కృషిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీహెచ్ సుధాకర్‌రెడ్డి (హెడ్‌ఓవర్‌మెన్), మారెపల్లి రాజిరెడ్డి (ఫిట్టర్), మహ్మద్‌తాజుద్దీన్ (ఈపీ ఆపరేటర్), కుక్కనారాయణ (ఈపీ ఆపరేటర్), ఎరుకల పోషం(జనరల్‌మజ్దూర్),గోపాల్(జనరల్‌మజ్దూర్)లను శాలువాలతో సన్మానించి, వారికి రావాల్సిన టర్మినల్‌బెనిఫిట్స్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ వెంక టయ్య, సేఫ్టీఅధికారి రాముడు, టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

‘నాణ్యమైన రక్షణ పరికరాలను అందించాలి’

కాకతీయఖని, జనవరి 2: సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు నాణ్యమైన రక్షణ పరికరాలను అందించాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, బ్రాంచి ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లి ఏరియాలోని కేఎల్‌పీ(కేటీకే 8వ) గనిని ఐఎన్‌టీయూసీ నాయకులు సందర్శించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నేతలు రాజేందర్, సమ్మిరెడ్డి మాట్లాడుతూ మ్యాన్ వేలోని కంప్యూటర్ సరిగా పనిచేయకపోవడంవలన ఇన్ , ఔట్ మాస్టర్లలో అయోమయం చోటు చేసుకుందని కార్మికులు తెలిపారని అలాగే ప్రస్తుతం కార్మికులకు అందిస్తున్న బూట్లు నాణ్యత కొరవడుతుందని, రెండు నెలలకే చిరిగిపోయి పాడైపోతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన బాట కంపెనీ బూట్లను అందించాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన పనిముట్లు అందించక పోవడంతో విరిగిపోతున్నాయని, క్యాంటీన్ లో యునిట్లు పెంచాలని కార్మికులు కోరుతున్నారని తెలిపారు. చలిరోట్లు బ్యాంక్‌హెడ్‌పైన పనిచేసే కార్మికులకు అందించక పోవడంతో కార్మికులు చలికి వనుకుతూ అనారోగ్యానికి గురవుతున్నారని, వారికి చలికోట్లు అందించాలన్నారు. అలాగూ రాత్రి షిఫ్ట్‌సైతం క్యాంటీన్ తెరిపించాలని కార్మికులు కోరుతున్నారని, కార్మికుల సౌకర్యార్థం క్యాంటిన్ తెరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే.హెస్సెన్ , కుడుదుల శంకర్, ఎమ్డీ.రఫీ, ఎన్ .రాజయ్య, రహిమొద్ధిన్ , మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రాట్యుటీని ఏడాదికి నెల జీతంతో లెక్క కడితేనే ప్రయోజనం

● ప్రస్తుత విధానంతో అతి తక్కువ మంది కార్మికులకు లబ్ధి

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన రూ.20లక్షల గ్రాట్యుటీకి సంబంధించి బొగ్గు బావుల్లో ప్రయోజనం తక్కువ మందికే కలిగే అవకాశం ఉంది. రిటైర్డ్ కార్మికులకు ఈ పరిధిలో వచ్చే వారికి కూడా అతి తక్కువే లభిస్తుంది. 30సంవత్సరాల సర్వీస్‌ను ఏడాది చొప్పున నెలకు ఉద్యోగి పొందే జీతంలో సగం జీతంతో గ్రాట్యుటీ లెక్కకడతారు. అనంతరం సర్వీస్‌ను నెల జీతంతో లెక్క కడతారు. దీని వల్ల సీనియర్లకు సైతం రూ.12,13,14,15 లక్షలు మాత్రమే వచ్చే అవకాశం ఉంది. 30 సంవత్సరాల సర్వీస్ తర్వాత పూర్తి ఏడాదికి ఒక నెల జీతం చొప్పున గ్రాట్యుటీకి లెక్కకడతారు. దీని వల్ల సీలింగ్ రూ.10 లక్షలకు ఎత్తివేసినప్పటికి ప్రయోజనం తక్కువ మందికే కలుగుతుంది. అయితే ప్రారంభం నుంచి పాత లెక్కలను పక్కకు పెట్టి 30 సంవత్సరాల సర్వీస్ తర్వాత అమలు చేస్తున్న నెల జీతం సర్వీస్ లెక్కను మొదటి సంవత్సరం సర్వీసు నుంచే నెల జీతం లెక్క కడితే ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది.

దీంతో చాలా మంది సింగరేణి కార్మికులంతా తమకు పాత లెక్కలు వదిలేసి కొత్త లెక్క ప్రకారం పూర్తి జీతంతో గ్రాట్యుటీని లెక్క కట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ దిశగా కార్మిక సంఘాలు కృషి చేయాలని కోరుతున్నారు.

సీలింగ్‌ను ఎత్తివేయాలి..

కోటిలింగం, టీబీజీకేఎస్ నేత

మొత్తానికే సీలింగ్‌ను ఎత్తివేసి గ్రాట్యుటీని మొత్తం సర్వీస్‌లో ఏడాదికి ఒక నెల జీతం లెక్క కట్టి ఇవ్వాలి. అలా చేస్తే తప్ప మెజారిటీ కార్మికులకు లాభం జరగదు. రూ. 20 లక్షలకు కూడా సీలింగ్ ఉండవద్దు. ఈ పద్ధతి పాటిస్తే కింది స్థాయి ఉద్యోగులకు కూడా ప్రయోజనం జరుగుతుంది. లేని పక్షంలో 30 ఏండ్ల సర్వీస్‌ను ప్రతీ ఏడాది సగం నెల జీతంతో లెక్కకడితే పెద్ద ప్రయోజనం ఉండదు.

‘పర్యావరణ పరిరక్షణకు యాజమాన్యం చర్యలు’

మందమర్రి, జనవరి2: మందమర్రిలో పర్యావరణ పరిరక్షణకు యాజమాన్యం కృషి చేస్తుందని ఏరియా జీఎం రాఘవులు పేర్కొన్నారు. సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బంది, అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పార్కులో అన్న రకాల మొక్కలను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. మొక్కల పెంపకం ద్వారా మంచి గాలి పీల్చుకునే అవకాశం ఉంటుందన్నారు. పార్కు ఏర్పాటుతో సివిల్ డిపార్ట్‌మెంట్ అధికారులకు, సిబ్బందికి కొంత ఆహ్లాదకరమైన వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు.

అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకంతో సాధ్యమన్నారు. పార్కు ఏర్పాటుకు కృషి చేసినటువంటి సిబ్బందిని, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సివిల్‌డీవైజీఎం రాజశేఖర్, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



పార్కును ప్రారంభిస్తున్న జీఎం రాఘవులు

బిట్స్

జీఎం కార్యాలయంలో క్యాంటీన్ల ఏర్పాటు

మందమర్రి, జనవరి2: మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అధికారుల, సిబ్బంది కోసం క్యాంటీన్‌ను సోమవారం అధికారులు ప్రారంభించారు. ఈ క్యాంటీన్ ఏర్పాటు వల్ల ఉదయం పూట అధికారులు, సిబ్బందికి టిఫిన్ భుజించే సౌకర్యం ఏర్పడింది. అంతేకాకుండా మధ్యాహ్నం టిఫిన్ తీసుకెళ్లని వారికి ఈ క్యాంటీన్ ఎంతగానో దోహదపడనుంది.

‘రిటైర్డ్ కార్మికులను పట్టించుకోని యాజమాన్యం’

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి2: సింగరేణిలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం చూపుతున్నదని పలువురు రిటైర్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కాలనీలో సమావేశమైన రిటైర్ కార్మికులు యాజమాన్య వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 30, 35 ఏళ్ళు సంస్థ అభివృద్ధికి కృషిచేసిన తమ కు సంస్థనుండి రావాల్సిన బకాయిల చెల్లింపులో కాలయాపన చేస్తున్నట్లు పేర్కొన్నారు. సకలజనుల సమ్మెలో పాల్గొన్న తమకు సమ్మెకాలపు వేతనాలు చెల్లించలేదన్నారు. సీఎం కేసీఆర్ రిటైర్ కార్మికుల గోడుపట్టించుకోవాలని కోరారు. ఈసమావేశంలో రిటైర్డ్ కార్మికులు కొండ్రసత్యానారాయణ, కుమారస్వామి, కొంరయ్య, కోట మల్లయ్య, బాలయ్య, సాంబమూర్తి, పుల్లయ్య, శంకర్‌నాయక్‌లు పాల్గొన్నారు.

‘మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి’

కోల్‌సిటీటౌన్, జనవరి2: మహిళలు ఆత్మవిశ్వాసంతో ఆర్థిక స్వావలంభన సాధించి అన్ని రంగాల్లో రాణించాలని సింగరేణి ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి ఆకాంక్షించారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో గోదావరిఖని విఠల్‌నగర్‌లోని గ్రంథాలయంలో మంళవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీఎం విజయపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్త సంవత్సరం మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాలను ఆదర్శ మహిళలుగా రాణించాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సేవా సమితి సభ్యురాలు గండ్ర రేఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం డాక్టర్ రవి పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకతలపై సమీక్ష

కాకతీయఖని, జనవరి 2: ఏరియాలోని గనుల్లో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకతలపై ఏరియాలోని అధికారులతో జీఎం కొండయ్య మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు గనుల్లో ఉత్పత్తి పెంచి లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. డిసెంబర్ మాసంలో ఉత్పత్తిలో వెనుకబాటుకు గల కారణాలు, జనవరి నెలలో ఉత్పత్తికి ఎదురయ్యే సవాళ్లపై చర్చించారు. జనవరి నెలలో కేటీకే ఓసీపీ-2లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి, ఇన్ చార్జి ఎస్‌వోటూ జీఎం రవీందర్ ఏరియా పర్సనల్ మేనేజర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

గోండు గూడ అడవుల్లో చుక్కల దుప్పి హతం

జన్నారం, జనవరి 2: కవ్వాల టైగర్‌ జోన్‌లోని జన్నారం డివిజన్‌ పరిధిలోని గోండుగూడ అడవిలో గుర్తు తెలియని వ్యక్తులు చుక్కల దుప్పిని హతమార్చారు. ఎఫ్‌ఆర్‌ఓ ప్రతాప్‌, ఎఫ్‌ఎస్‌ఓ ప్రకాష్‌ తెలిపిన వివరాల ప్రకారం.. చుక్కల దుప్పిని హతమార్చిన వేటగాళ్లు పోగులు వేస్తున్నారన్న సమాచారంతో దాడి చేయడంతో దుండగులు పారిపోయారు. దుప్పి పంచనామ కోసం లక్షెట్టిపేట కోర్టు జడ్జి అనుమతికి అధికారులు వెళ్లినట్లు తెలిపారు.

సీసీ పుటేజీల పరిశీలన



సీసీ పుటేజీని పరిశీలిస్తున్న డీఎస్పీ

కాగజ్‌నగర్‌, జనవరి 2: రెండు రోజుల క్రితం పట్టణంలో మీనాక్షీ జ్యువెల్లర్స్‌లో జరిగిన చోరీ సంఘటనపై డీఎస్పీ పి సాంబయ్య ఆధ్వర్యంలో సీఐ వెంకటేశ్వర్లు సీసీ పుటేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అన్ని దుకాణాల్లో సీసీ పుటేజీలు తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. రోడ్డు మీద నుంచి వెళ్లే వాహనాలు కనిపించేలా చూసుకోవాలన్నారు.

పరారీ నిందితులను కోర్టులో హాజరు పర్చిన ఎక్సైజ్‌ శాఖ

బెల్లంపల్లి, జనవరి 2: జిల్లా ప్రొహిబిషనX ఎక్సైజ్‌ అధికారి డి. నర్సింహారెడ్డి ఆదేశానుసారం మంగళవారం ముగ్గురు పరారీ నిందితులను పట్టుకుని రిమాండ్‌ నిమిత్తం స్పెషల్‌ ఎక్సైజ్‌ కోర్టులో హాజరు పర్చినట్లు ఎక్సైజ్‌ ఎస్‌ఐ టి నర్సింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. చామనX పల్లి గ్రామానికి చెందిన బుక్య సంపతX , బుక్య నారాయణ, మాలోతX కుమార్‌లను కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

గిరిజన పత్తి రైతు ఆత్మహత్య

తాంసి, జనవరి 2: పంట దిగుబడులు రాక అప్పులు తీర్చే మార్గం లేక ఓ గిరిజన రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదిలాబాద్‌ జిల్లా భీంపూర్‌ మండలం బెల్సారిరాంపూర్‌ గ్రామానికి చెందిన మేస్రం నాగోరావ్‌(39) అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఐదెకరాల సొంత పొలంతోపాటు మరో మూడెకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో పంట దిగుబడులు రాలేదు. ఇటీవల రుణం తీసుకొని చేనులో బావి తవ్వించడంతో పాటు ఆయిల్‌ ఇంజనX కూడా తెచ్చుకున్నారు. అప్పులు పెరిగి మనస్థాపం చెందాడని గ్రామస్థులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

నాలుగు ఇళ్లలో చోరీ

16 తులాల బంగారం, 90వేల నగదు అపహరణ



డాగ్‌స్కాడ్‌తో తనిఖీ చేస్తున్న పోలీసులు

మంచిర్యాల క్రైం, జనవరి2: పట్టణంలోని కాలేజీ రోడ్డు, రాంనగర్‌కు చెందిన నాలుగు ఇళ్లలో చోరీ చేసిన దొంగలు 16 తులాల బంగారంతో పాటు 90వేల నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలేజీ రోడ్డులో ఉంటున్న కాషిపాక అంజయ్య కరీంనగర్‌ జిల్లా రామడుగు మండలం వెదరలో ఉంటున్న తన కూతురు ఇంటికి వెళ్లారు. సోమవారం రాత్రి ఆయన ఇంటి తాళం పగులగొట్టిన దొంగలు బీరువాలో ఉన్న రూ. 90వేలతో పాటు 16 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. మొత్తం ఆయన ఇంట్లో రూ.6 లక్షల విలువ చేసే నగదు, నగలు చోరీ చేశారు. అదే కాలనీకి విశ్వనాథం జనగాంలోని అత్తగారింటికి వెళ్లారు. సోమారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. గనించిన స్థానికులు ఫోన్‌ ద్వారా విశ్వనాథంకు సమాచారం అందించారు. ఇంట్లోకి వెళ్లి చూడగా నగదు, నగలు పోలేదు. అలాగే రిటైర్డ్‌ ఉద్యోగి బండ శంకరయ్య కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నారు. సోమవారం రాత్రి ఆయన ఇంట్లో చోరీకి ప్రయత్నించిన దొంగలు నగలు, నగదు లేకపోవడంతో విఫలయత్నం చెందారు. రాంనగర్‌ గీతామందిర్‌ సమీపంలోని గడ్డం శ్రీనివాస్‌ సోదరుడి ఇంట్లో చోరీకి యత్నించి విఫలమయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ వేణు చందర్‌ తెలిపారు.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ గౌస్‌బాబా

నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నెన్నెల సర్పంచX , కార్యదర్శిపై గ్రామస్థుల ఆరోపణ

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) గ్రామ పంచాయతీకి చెందిన రూ. 15 లక్షల నిధులను దుర్వినియోగం చేయడంతో పాటు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని సర్పంచ్‌, కార్యదర్శిపై నెన్నెల గ్రామస్థులు మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్పంచ్‌, కార్యదర్శి కుమ్మక్కై నాలుగు సంవత్సరాల్లో ప్రజాధనాన్ని దోచుకొని అక్రమ ఆస్తులు కూడగట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా గ్రామ సర్పంచ్‌ అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తులు ఇప్పుడున్న ఆస్తులపై విచారణ జరపాలని వారు కోరారు. కారు, రెండు ట్రాక్టర్లు, రూ. 50 లక్షల విలువ చేసే ఇల్లు, క్రషర్‌ మిషన్‌ అక్రమంగానే సంపాదించారని సర్పంచX పై ఆరోపణలు చేశారు. నెన్నెల, నందులపల్లి శివారులో గల బొక్కలవాగు ప్రాజెక్టులో ముంపునకు గురైన నాలుగు ఎకరాల శిఖం భూమి, నెన్నెల శివారులో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి మంజూరైన ఎమ్మెల్యే నిధులను దారి మళ్లించి, తమ సొంత భూములలో రోడ్డు వేయించుకున్నారని ఆరోపించారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో గట్టు భానేష్‌, గడ్డం వెంకటగౌడ్‌, శివలింగయ్య, శంకర్‌గౌడ్‌, మిట్టె నాగయ్య, గట్టు రాజేశ్వరి, తదితరులు ఉన్నారు. ఫిర్యాదుకు సంబంధించిన సాక్షాధారాలను కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదుపత్రంలో అందజేసినట్లు వారు తెలిపారు.

డ్రంకెనX డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

తాండూర్‌, జనవరి 2: అతిగా మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో ఇద్దరు వ్యక్తులకు 4రోజుల జైలు శిక్ష పడింది. తాండూర్‌ ఎస్సై కొత్తపల్లి రవి తెలిపిన వివరాల ప్రకారం డిసెంబర్‌ 31న రాత్రి సమయంలో అతిగా మద్యం తాగిన ఎన్‌.రాజయ్య, కె.అకుల్‌లు వాహనాలు నడుపుతూ డ్రంక్‌ అండ్‌ డ్రైవ్‌లో పట్టుబడినారు. వారిని పోలీసులు మంగళవారం బెల్లంపల్లి ఫస్ట్‌ క్లాస్‌ జ్యుడిషియల్‌ మెజిస్ట్రేట్‌ ప్రసాద్‌ ముందు హాజరు పర్చారు. దీంతో వారిద్దరికి 4రోజుల సాధారణ జైలు శిక్షను విధించినట్లు ఎస్సై కె.రవి తెలిపారు.

‘శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు’



నేరడిగొండలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

నేరడిగొండ, జనవరి 2: ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని నేరడిగొండ ఎస్సై వెంకన్న హెచ్చరించారు. మంగళవారం ఆదిలాబాద్‌ జిల్లా నేరడిగొండ మండలానికి వచ్చిన ప్రత్యేక బలగాలతో మండల ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే సమాచారం అందించాలని కోరారు. ప్రజలు సహకారాలు అందించి, సంయమనం పాటించాలని కోరారు.

చర్చిలో అగ్నిప్రమాదం



దగ్ధమైన సామాగ్రి

ఆసిఫాబాద్‌, జనవరి 2: పట్టణంలోని ఎన్‌జీవో కాలనీలో గల బేతనీయ చర్చిలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్‌ సర్క్యూట్‌తో ఒక్కసారిగా పొగలు వ్యాపించడంతో కాలనీవాసులు గమనించి ఫైర్‌ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్‌ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఫ్రిజ్‌, డ్రెస్సింగ్‌ టేబుల్‌, తదితర వస్తువులు కాలి పోగా రూ.20 వేల ఆస్తి నష్టం వాటిల్లిందని ఫైర్‌ అధికారి రవీందర్‌ రెడ్డి తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. ఫైర్‌ సిబ్బంది గణపతి, రమేష్‌, రాజేందర్‌, నాగరాజు, తులసీదాస్‌ తదితరులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి వివాహిత మృతి

లక్షెట్టిపేట, జనవరి 2: నూతన సంవత్సరం రోజు మద్యం సేవించాడని భర్తతో గొడవ పడిన ఓ వివాహిత క్షణికావేశంలో పురుగులమందు తాగి మృతిచెందింది. మృతురాలి తండ్రి ఎగ్గటి సత్తయ్య తెలిపిన వివరాలు ప్రకారం.. అతడి కూతురు రమాదేవి (28)కి 12 సంవత్సరాల క్రితం అంకత్‌పల్లి గ్రామానికి చెందిన ఎంబడి అంజయ్యతో వివాహం జరిగింది. అంజయ్య సంవత్సరం నుంచి మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో అంజయ్య జనవరి 1న మద్యం తాగి ఇంటికి వచ్చాడు. కొత్త సంవత్సరం రోజు మందు తాగాడని, రమాదేవి భర్తతో గొడవ పడింది. అదే కోపంలో మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ రాత్రి ఒకటిన్నర సమయంలో ఆమె మృతి చనిపోయింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



రమాదేవి మృతదేహం

వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి

కాగజ్‌నగర్‌ టౌన్‌, జనవరి 2: పట్టణంలోని వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని పలువురి వ్యాపారులతో మాట్లాడారు. అనుమానస్పద వ్యక్తులపై ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే సీసీ కెమెరాలు దుకాణాలు ముందు తప్పకుండా పెట్టుకోవాలన్నారు.

ఒకరిపై కేసు నమోదు

సిర్పూర్‌(టి), జనవరి 2: మండలం టోంకినికి చెందిన మారుతిని సోమవారం రాత్రి గుర్తు తెలియని ఆటో ఢీ కొనడంతో కాలు విరిగింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అడిషనల్‌ ఎస్సై పురుషోత్తం తెలిపారు.

అంగడంగడి!



చెన్నూర్ మండలంలోని కిష్టంపేటలో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం..

» సమస్యల వలయంలో అంగన్X వాడీ కేంద్రాలు
» అద్దె గదుల్లో, అరకొర వసతుల నడుమ కొనసాగింపు
» భోజనంలో కనీస నాణ్యతకు తిలోదకాలు
» పిల్లలను పంపేందుకు తల్లిదండ్రుల విముఖత
» చాలాచోట్ల పట్టుమని పది మంది చిన్నారులూ కరువు

మంచిర్యాల జిల్లాలోని అంగన్X వాడీ కేంద్రాలు అంగడంగడిగా మారాయి. ఒకరకంగా చెప్పాలంటే పీకల్లోతు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) ద్వారా ఐదు సంవత్సరాలలోపు బాలబాలికలకు పౌష్టికాహారం, పూర్వ విద్యను అందించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కానీ చాలాకేంద్రాలకు సొంత భవనాలు లేవు. అద్దె గదుల్లో, అరకొర వసతుల నడుమ కొనసాగుతున్నాయి. సుమారు 216 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా చోట్ల ఆయాలే దిక్కవుతున్నారు. వీరిద్దరూ లేని చోట కేంద్రాలు తెరుచుకోవడం లేదు. ఏ కేంద్రంలోనూ సరిపడా ఆటవస్తువులు లేవు. ప్రహరీలు లేక పురుగూపుట్రా భయం పొంచి ఉన్నది. భోజనంలో నాణ్యత కరువైంది. చిన్నారులు కనీసం నాలుగు అక్షరాలో, పద్యాలో నేర్చుకుంటారన్న గ్యారెంటీ కూడా లేదు. దీంతో పిల్లలను పంపేందుకు తల్లిదండ్రులు ముందుకురావడంలేదు. ఫలితంగా జిల్లాలోని ఏ అంగన్X వాడీ కేంద్రంలో చూసినా పట్టుమని పది మంది చిన్నారులు కూడా కనిపించడం లేదు.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

జిల్లాలో 896అంగన్X వాడీ కేంద్రాలు, మరో 173 మినీ అంగన్X వాడీ కేంద్రాలు న్నాయి. మొత్తం 1069 మంది టీచర్లకుగాను 820 మంది పనిచేస్తున్నారు. మరో 216 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 1069 మంది ఆయాలకుగాను కేవలం 735 మంది మాత్రమే ఉన్నారు. 334 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐదేళ్ల లోపు చిన్నారులు సుమారు 33వేల మంది ఉండగా, సుమారు 10,500 మంది గర్భి ణులు, బాలింతలు అంగన్X వాడీకేంద్రాల ద్వారా పౌష్టికాహారం పొందుతున్నట్లు గణా ంకాలు చెబుతున్నాయి. కానీ వాస్తవ పరిస్థితులు ఇందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. టీచర్, ఆయా పోస్టులు ఖాళీగా ఉన్న చోట అంగన్X వాడీకేంద్రాలు తెరుచు కోవడం లేదు. అద్దెభవనాల్లో అరకొర వసతుల నడుమ కొనసాగుతుండడం, రక్షణ లేకపోవడం, ఆటపాటలకు అవకాశం లేకపోవడం, భోజనంలో నాణ్యత లేక పోవడంలాంటి కారణాలతో వీటిలో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ససేమిరా అంటున్నారు. ఫలితంగా జిల్లా వ్యాప్తంగా అంగన్X వాడీ కేంద్రాల్లో వేళ్లపై లెక్కపెట్టగలిగే స్థాయిలోనే చిన్నారు లుంటు న్నారు. ఈ క్రమంలో జిల్లాలోని వివిధ మండలాల్లో అంగన్X వాడీ కేంద్రాలను 'ఆంధ్రజ్యోతి' పరిశీలించగా, పలు సమస్యలు వెలుగుచూశాయి.


చెన్నూరు మండలం ఒడ్డెపల్లిలో అద్దె గుడిసెలో కొనసాగుచున్న అంగన్‌వాడీ కేంద్రం

● చిన్నారులు కరువు..


కోటపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తక్కువ సంఖ్యలో హాజరైన విద్యార్థులు

కోటపల్లి: కోటపల్లి మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు కరువయ్యారు. ఆయా కేంద్రాల్లో రక్షణ లేదనీ, పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయకపోవడం వల్లే తమ పిల్లలను పంపడం లేదని తల్లిదండ్రులు చెబుతున్నారు. మండలంలోని చాలా కేంద్రాలు ఎప్పుడో ఒకసారి తప్ప తెరుచుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కోటపల్లితో పాటు సర్వాయిపేట, మల్లంపేట, కొండంపేట, షెట్‌పల్లిలోని కేంద్రాలు నిత్యం తెరుచుకుంటున్నా, చిన్నారులు ఉండడం లేదు. 'ఆంధ్రజ్యోతి' సందర్శించినప్పుడు కోటపల్లిలోని ఒకటో కేంద్రంలో ఐదుగురు, రెండో కేంద్రంలో 8 మంది మాత్రమే ఉన్నారు. కేంద్రాలు ఇరుకు గదిలో కొనసాగుతుండడం, బియ్యం, కోడిగుడ్లు, పౌష్టికాహారం, ఆట వస్తువులు అందులోనే వేయడంతో చిన్నారులు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి ఉంది.

● అద్దె ఇళ్లే దిక్కు..


నెన్నెలలో కిరాయి ఇంట్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం

నెన్నెల: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంతభవనాలు కరువయ్యాయి. 38 అంగన్‌వాడీ కేంద్రాలకుగాను 11 సెంటర్లు కిరాయి ఇళ్లలో, 9 కేంద్రాలు స్థానిక సంస్థలు సమకూర్చిన తాత్కాలిక ఇళ్లలో కొనసాగుతున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో 5 కేంద్రాలు నడుస్తున్నాయి. కేవలం తొమ్మిది కేంద్రాలకు మాత్రమే సొంతభవనాలున్నాయి. దీంతో పిల్లలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. కొన్నికేంద్రాలు గ్రామాలకు దూరంగా ఉండడంతో చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలు వెళ్లలేని పరిస్థితి ఉన్నది. అద్దె ఇళ్లలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడం సమస్యగా మారింది. ఆయా కేంద్రాల ద్వారా పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదనే ఆరోపణలున్నాయి.

● కనీస సౌకర్యాలు ఎక్కడ?


భీమిని మండలం లక్ష్మీపూర్‌లో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

భీమిని: భీమిని మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె ఇళ్లలో కొనసాగుతున్నాయి. అవి కూడా శిథిలావస్థకు చేరిన ఇరుకుగదుల్లో నడుస్తుండగా, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 21 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో కేవలం మూడు కేంద్రాలకు మాత్రమే పక్కా భవనాలున్నాయి. పది కేంద్రాలు అద్దెగదుల్లో నడుస్తున్నాయి. తొమ్మిది కేంద్రాలను ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించకపోవడంతో కేంద్రాలను ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూస్తారో తెలియని పరిస్థితి ఉన్నది. పర్యవేక్షణ లోపంతో కేంద్రాలు సరిగ్గా నడవడం లేదనే ఆరోపణలున్నాయి. ఏ ఒక్క సెంటర్‌లోనూ వంట చేయడం లేదు. దీంతో గర్భిణులకు మధ్యాహ్నభోజనం అందడం లేదు. పౌష్టికాహారాన్ని కూడా తూతూమంత్రంగానే పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. పాల సరఫరా మానేశారు. కేంద్రాల్లో ఆటవస్తువులు లేకపోవడంతో పిల్లలు రావడం లేదు.

● అరకొర వసతుల నడుమ

చెన్నూర్: చెన్నూర్ మండలంలోని అంగన్‌వాడీకేంద్రాలు అరకొరవసతుల నడుమ కొనసాగుతున్నాయి. చెన్నూర్ పట్టణంతో పాటు మండలంలో 48 అంగన్‌వాడీ కేంద్రాలు 4 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాల్లో 2,567 మంది చిన్నారులు చదువుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. పలుకేంద్రాలను 'ఆంధ్రజ్యోతి' మంగళవారం సందర్శించగా, వివిధ సమస్యలు వెలుగుచూశాయి. ఎల్లక్కపేట అంగాన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త విధులకు హాజరు కాలేదు. ఇక్కడికి ఆయా వచ్చినా, 40 మంది చిన్నారులకుగాను ఒక్కరు కూడా హాజరుకాలేదు. లంబాడీపల్లి అంగన్‌వాడీ కేంద్రం తెరచుకోనేలేదు. కార్యకర్త, ఆయా ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో ఎవరికీ తెలియదని గ్రామస్థులు ఆరోపించారు. కిష్టంపేట 1 వ కేంద్రంలో కార్యకర్త మాత్రమే ఉన్నారు. ఉదయం పూట పిల్లలు వచ్చి వెళ్లారని కార్యకర్త సుగుణ పేర్కొన్నారు. కిష్టంపేట 3 కేంద్రంలో పనిచేస్తున్న కార్యకర్త అమృత కేంద్రానికి రాలేదని గ్రామస్థులు తెలిపారు. అక్కడ ఒక్క ఆయానే ఉండడం గమనార్హం. కార్యకర్తలు విధులకు ఎగనామం పెడుతుండడంతో చిన్నారులకు పౌష్టికాహారం అందడం లేదు. కేంద్రాల్లో పని చేసే కార్యకర్తలంతా పట్టణం నుండే రాకపోకలు సాగిస్తుండడంతో ఈ దుస్థితి నెలకొన్నది.


లంబడిపల్లిలో తెరచుకోని అంగన్‌వాడీ కేంద్రం..

● హాజరుశాతం అంతంతే..


హాజీపూర్ మండలంలోని దొనబండలోని అంగన్‌వాడీ కేంద్రం

మంచిర్యాల రూరల్: హాజీపూర్ మండలంలోని అంగన్X వాడీకేంద్రాలు అంతంతమాత్రంగానే నడుస్తు న్నాయి. మండ లంలో 30 అంగన్‌వాడీ కేంద్రాలు నడు స్తుండగా, కేవలం 14 కేంద్రాలకే పక్కాభవనాలున్నాయి. 13 కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానించగా, మూడు కేంద్రాలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి. ము ల్కల్లలోని 1,2 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు లేరు. వేంపల్లిలోని ఎస్సీ కాలనీలోని కేంద్రంలో టీచర్ లేరు. చిన్న గోపాల్‌పూర్ కేంద్రంలోని టీచర్ పోస్టు ఖాళీగా ఉన్న ది. అంగన్X వాడీ కార్యకర్తలు, ఆయాలు సమయపాలన పాటిం చడం లేదనీ, కేంద్రాలను ప్రతిరోజూ తెరవడం లేదనే ఆరోప ణలున్నాయి. అరకొర వసతుల కారణంగా తమ చి న్నారులను పంపేందుకు తల్లిదండ్రులు ముందుకురావడం లేదు.

● చిన్నారులు కరువు..

మందమర్రి రూరల్: మందమర్రి మండలంలోని అంగన్X వాడీకేంద్రాల్లో కార్య కర్తలు, ఆయాల ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. 7 టీచర్, 10 ఆయా పోస్టులు ఖాళీగా ఉండడంతో ఆయా కేంద్రాలు తెరుచు కోవడం లేదు. మండలంలో 97 అంగన్‌వాడీ కేంద్రాలుండగా, చాలా సెంటర్లు అద్దె ఇళ్లలో నడుస్తున్నాయి. కనీస వస తులు, ఆటవస్తువులు లేకపోవడం, పౌష్టికాహారం అందకపోవడంతో తల్లిదండ్రులు, తమ చిన్నారులను పంపేందుకు ముం దుకు రావడం లేదు. సారంగపల్లి గ్రామ పంచాయతీలోని తుర్కపల్లి, శంకర్‌పల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటుచేయాలనే డిమాండ్ ఉన్నప్పటకీ పట్టించుకున్నవారు లేరు.

● పక్కాభవనాలు లేవు..

నస్పూర్: నస్పూర్ మండలంలోని నాలుగు గ్రామ పంచాయితీల పరిధిలో 21 అంగన్‌వాడీ కేంద్రాలుండగా ఇందులో 15 కేంద్రాలు అద్దె ఇళ్లలోనే కొనసాగుతున్నాయి. కేవలం నస్పూర్, తాళ్ళపల్లిలో మాత్రమే పక్కా భవనాలున్నాయి. సంఘమల్లయ్యపల్లె, సుందరయ్యనగర్, తీగల్ పహాడ్, శ్రీరాంపూర్ కేంద్రాలు ప్రాథమిక పాఠశాలల అవరణలో కొనసాగుతున్నాయి. ఇంకా 15 కేంద్రాలకు పక్క భవనాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇరుకు గదులు, మౌలిక వసతులు లేకపోవడం వల్ల చిన్నారులను పంపేందుకు తల్లిదండ్రులు ముందుకురావడం లేదు.


నస్పూర్ మండలం తీగల్‌పహాడ్‌లోని అంగన్‌వాడీ కేంద్రం

● బిక్కుబిక్కుమంటూ..

తాండూర్: తాండూర్ మండలంలోని పలు అంగన్X వాడీకేంద్రాలు శిథిలావస్థకు చేరుకోగా, చిన్నారులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మండలంలో మొత్తం 66 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, 21 కేంద్రాలను సొంత భవనాల్లో, 20 కేంద్రాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. మిగిలిన 25 కేంద్రాలను వివిధ పాఠశాలలు, సింగరేణి భవనాల్లో కొనసాగిస్తున్నారు. సొంత భవనాలన్నీ సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించినవి కావడంతో శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియక తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. 90 శాతం కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్డి వసతి లేదు. ఇరుకు గదులు, ప్రహరీలు లేకపోవడం వల్ల చిన్నారులు స్వేచ్ఛగా తిరగలేకపోతున్నారు.


ఐబిలో శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ కేంద్రం

● మరుగుదొడ్లు ఎక్కడ?

భీమారం: భీమారం మండలంలోని మెజారిటీ అంగన్‌వాడీ కేంద్రాలు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయి. మండలకేంద్రంలోని కేవలం రెండు సెంటర్లకే పక్కాభవనాలున్నాయి. ఇక్కడి చిన్నారులకు ఉమ్మడిగా తరగతులు నిర్వహిస్తున్నారు. అద్దె ఇళ్లలో కనీస వసతులు కరువయ్యాయి. కనీసం మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో చిన్నారులు, కార్యకర్తలు, ఆయాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస మౌలిక వసతులు లేకపోవడం, పౌష్టికాహారం సక్రమంగా అందకపోవడం లాంటి కారణాలతో చాలా మంది తల్లిదండ్రులు తమ చిన్నారులను కేంద్రాలకు పంపడం లేదు.


అంగన్‌వాడీ కేంద్రంలో రయిమ్స్ నేర్చుకుంటున్న విద్యార్థులు

స్కేటింగ్‌లో రయ్.. రయ్!



కోచ్ లేదు.. ట్రాక్ లేదు.. కేవలం టీవీల్లో చూసే స్కేటింగ్ నేర్చుకున్నారు.. కిందపడి దెబ్బలు తగిలిన ప్రతిసారీ మరింత పట్టుదలతో ముందుకుసాగారు.. ప్రస్తుతం రోడ్లపై చిరుతల్లా దూసుకుపోతూ, రకరకాల విన్యాసాలతో అబ్బురపరుస్తున్నారు. ఎలాగైనా ఒలిపింక్స్‌లో చోటే లక్ష్యంగా సాధన చేస్తున్న ఇద్దరు స్నేహితులపై కథనం..

◆ నస్పూర్

» రెండేళ్లుగా ముమ్మరసాధన
» ఒలిపింక్స్‌లో చోటే లక్ష్యంగా ముందుకు
» రకరకాల విన్యాసాలతో అబ్బురపరుస్తున్న విద్యార్థులు

మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన లింగంపల్లి జయదేవ్, గడ్డంపల్లి సతీష్ స్కేటింగ్‌లో సత్తాచాటుతున్నారు. జయదేవ్ తల్లిదండ్రులు గోపాల్- లలితకాగా, గోపాల్ సింగరేణిలో ఉద్యోగం చేస్తున్నారు. సతీష్ తండ్రి శ్రీనివాస్‌రెడ్డి సింగరేణిలో సివిల్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. స్థానికంగా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న జయదేవ్, సతీష్ ఇద్దరూ స్నేహితులు. ప్రస్తుతం స్కేటింగ్‌లో రకరకాల విన్యాసాలతో అబ్బురపరుస్తున్నారు. వీరిద్దరు ఎవరి వద్దా ఎలాంటి శిక్షణ తీసుకోలేదు. రెండేళ్ల కింద టీవీలో స్కేటింగ్‌ను చూసి ఎలాగైనా స్కేటింగ్ నేర్చుకోవాలని నిర్ణయించుకున్నారు. తల్లిదండ్రులకు చెప్పగా ప్రోత్సహించారు. తొలిసారి కాళ్లకు స్కేట్స్ కట్టుకొని గోడలను పట్టుకుంటూ ముందుకెళ్లారు. ఈ క్రమంలో ఎన్నోసార్లు జారిపడి, దెబ్బలు తగిలినా పట్టించుకోకుండా ఆత్మవిశ్వాసం, పట్టుదలతో సాధన చేశారు.


గల్లీ రోడ్డుపై స్కేటింగ్ చేస్తున్న జయదేవ్,సతీష్


● ఒలింపిక్స్‌లో స్థానమే లక్ష్యంగా..

స్కేటింగ్‌తో పాటు జయదేవ్ హ్యాండ్‌బాల్, సతీష్ కబడ్డీ ఆడుతారు. జిల్లాలో ఎక్కడ కూడా స్కేటింగ్ ట్రాక్ లేదు. దీంతో వీరిద్దరూ ప్రస్తుతం రద్దీలేని రోడ్లపైనే స్కేటింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం గంటకు 30 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్నారు. పలు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన వీరిద్దరూ 2024లో జరగనున్న ఒలిపింక్స్‌లో స్థానమే లక్ష్యంగా సాధన చేస్తున్నారు.


రోడ్డుపై స్కేటింగ్ చేస్తున్న జయదేవ్

ఎన్నోసార్లు కిందపడ్డాను..

-లింగంపల్లి జయదేవ్, నస్పూర్ కాలనీ



టీవీల్లో ప్రసారమయ్యే రోలర్ స్కేటింగ్, ఐస్ స్కేటింగ్ చూసి నాకూ స్కేటింగ్ నేర్చుకోవాలని అనిపించింది. రెండేళ్ల కింద వేసవి సెలవుల కోసం హైదరాబాద్‌లోని చుట్టాల ఇంటికి వెళ్లాను. మా నాన్నతో బలవంతంగా స్కేట్స్ కొనిపించాను. స్కేటింగ్ చేసే సమయంలో ఎన్నోసార్లు కిందపడ్డాను. దెబ్బలు తగిలాయి. కానీ వెనుకడుగు వేయలేదు. కష్టపడి బ్యాలన్స్ చేసుకుంటూ మెల్లమెల్లగా ముందుకు కదిలాను. ప్రస్తుతం రోడ్డుపై 30కిలోమీటర్ల వేగంతో సాగిపోగలను.

నిరంతర సాధన..

-గడ్డంపల్లి సతీష్, నస్పూర్ కాలనీ



ప్రస్తుతం నేను ఎనిమిదో తరగతి చదువుతున్నాను. ప్రతిరోజూ స్కేటింగ్ సాధన చేస్తున్నాను. రోడ్పుపై గంటకు 30 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోగలను. నేర్చుకునే సమయంలో ఎన్నోసార్లు కిందపడి గాయాలపాలయ్యాను. ప్రతిసారీ అమ్మానాన్న లేపి నిలబెట్టేవారు. వారే నన్ను ముందుకు నడిపించారు. ఎలాగైనా ఒలిపింక్స్‌లో ఎంపికకావడమే లక్ష్యంగా సాధన చేస్తున్నాను.

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
   1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసబంధం ఉంటుంది
   2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది
2. శీర్షికా పద్ధతిలో లోపం
   1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
   2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
   3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
   4) పైవన్నీ
3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
   1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
   2) విద్యార్థికి విసుగు రావచ్చు
   3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
   4) మనో వైజ్ఞానికంగా తగినది
4. శీర్షికా పద్ధతిలో లాభం?
   1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
   2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
   3) మనో వైజ్ఞానికంగా తగినది
   4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు
5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
   1) మనో వైజ్ఞానిక ఆధారాలు
   2) అభ్యసన అనుభవాలు
   3) భాషా శైలి 4) విజయ జ్ఞానం
6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
   1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
   2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
   3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
   4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి
7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
8. కిందివాటిలో రచయిత లక్షణం?
   1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
   2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
   3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
   4) పైవన్నీ
9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
   1) ఉపయోగితా సూత్రం
   2) సమైక్యతా సూత్రం
   3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
   4) విరామ సమయ సద్వినియోగ సూత్రం
10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
    1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
    3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి
11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
    1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
    3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3
12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 100 మార్కులు 2) 140 మార్కులు
    3) 110 మార్కులు 4) 120 మార్కులు
13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 1200 మార్కులు 2) 300 మార్కులు
    3) 250 మార్కులు 4) 350 మార్కులు
14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 100 మార్కులు 2) 150 మార్కులు
    3) 200 మార్కులు 4) 50 మార్కులు
15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
    1) 40 మార్కులు 2) 100 మార్కులు
    3) 150 మార్కులు 4) 50 మార్కులు
16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
    1) చారిత్రక పద్ధతి 2) భావనల పద్ధతి
    3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి
17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
    1) చారిత్రక 2) శీర్షిక
    3) ఏక కేంద్ర 4) శాఖాంతర
18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజి సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
    1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
    2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
    3) గెస్టాల్ట్ వాదం
    4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టిఆర్‌టి - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏకకేంద్ర
    3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి
20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏక కేంద్ర
    3) రుతు క్రమ 4) సమైక్య
21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక 2) ఏక కేంద్రక
    3) రుతు క్రమ 4) సమైక్య
22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందింపచేసే పద్ధతి?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందింప చేసే పద్ధతి ఏది?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) భావన 2) ప్రక్రియ
    3) శాఖాంతర 4) శీర్షిక
25. COPES ముఖ్య ఉద్దేశం?
    1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
    2) మౌళిక భావనలను పెంపొందించడం
    3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం
26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
    1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
    3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
    1) లాటిన్ 2) గ్రీక్
    3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం
28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
    1) ఎన్ ఎస్ఎస్ఇ ఇయర్ బుక్(1960)
    2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
    4) స్పియర్స్
29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
    1) ఎన్ ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
    2) వెన్నింగ్ హామ్
    3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్
30 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
    1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
    3) కొఠారి కమిషన్ 4) వాగేల్
31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
    1) ఎన్ ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
    2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
    4) స్పియర్స్
32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్నే దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
    1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
    3) జాకబ్ సన్ 4) ఎడ్వర్ట్ విక్టర్
33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
    1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
    3) జాతీయ విద్యా విధానం-1986
    4) ఈశ్వరీభాయి పటేల్ కమిటీ-1977
34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
    1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
    3) సామాజిక వనరుల సద్వినియోగం
    4) చిన్న కుటుంబ భావన
35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
    1) 80, 20 2) 20, 80
    3) 70, 30 4) 50, 50
36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
    1) 3 2) 5 3) 7 4) 10
37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
    1) కొఠారి కమిషన్
    2) మాధ్యమిక విద్యా కమిషన్
    3) జాతీయ విద్యా విధానం-1986
    4) ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ
38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
    1) కృత్య కేంద్రీకృత సూత్రం
    2) సమైక్యతా సూత్రం
    3) అనుభవ సామర్థ్యం సూత్రం
    4) వ్యవస్థీకరణ సూత్రం
39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరీక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
    1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం
40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
    1) అనుభవ సామర్థ్య సూత్రం
    2) వ్యవస్థీకరణ సూత్రం
    3) దూరదృష్టి సూత్రం
    4) పరిరక్షణ సూత్రం



ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ

41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
    1) వ్యవస్థీకరణ సూత్రం
    2) అనుభవ సామర్థ్య సూత్రం
    3) మార్పునకు అనువుగా ఉండటం
    4) ఏదీ కాదు
42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
    1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
    3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి
43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
    1) ఏక కేంద్ర 2) చారిత్రక
    3) ప్రక్రియ 4) శీర్షిక
44. అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
    1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి
45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
    1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి
46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
    1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
    3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి
47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
    1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
    3) తార్కి పద్ధతి 4) చారిత్రక పద్ధతి
48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
    1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
    3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి
49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
    1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
    3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి
50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
    1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
    3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that _______:**
a) Object b) Interface
c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These
9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These
10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These
11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These
12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These
13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These
14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These
16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These
17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These
18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These
19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These
20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These
22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These
23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These
25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These
27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These
28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These
29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These
30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These
31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These
32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These
33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These
34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These
36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These
37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These
38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These
39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These
40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These
41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These
43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a


అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu



మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథ : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్నాథ్ 2. కేదార్నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్నాథ్
జంబ్లింగ్ వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



విజయవంతమైన 2వ వారం



శాంతి
70 ఎ/సి - నారాయణగూడ
11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15	Cinemas AMEERPET 11.15,8.00,10.40
PVR 10.40,5.25,8.10,10.50	Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30
PVR బంజారాహిల్స్ - 1.50,10.50	Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30	Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
PVR 10.15,1.35,4.25,8.00,10.50	Cinépolis 10.30,1.20,3.40,7.15
INOX ఎ/సి - 2.00,5.20,10.30	Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
INOX కాచిగూడ - 1.15,7.20	ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00	Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40	TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
CINEPRIDE 11.30,2.45,6.30,9.45	MULTIPLEX 11.00,1.45,7.45,10.00
ASIAN MULTIPLEX - 11.00,1.50,4.50,7.40	ASIAN చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40	ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45	GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 9.00	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట

లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య
35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN 10.40,1.45,4.30,7.40,10.30	Cinemas AMEERPET అమీర్‌పేట - 10.15,1.00,7.20
ASIAN కూకట్‌పల్లి - 10.40,1.30,7.30	Cinemas SHAMEERPET శామీర్‌పేట - 11.00,4.40
ASIAN 10.30,4.40,7.30,10.30	Cinépolis కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
ASIAN RADHIKA కాప్రా - 10.35,4.35,10.30	Cinépolis సిసిపిఎల్ - 10.00,6.40,10.10
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM	Cinépolis 10.30,1.20,7.30,10.45
ASIAN చింతల్ - 11.30,6.30	TIVOLI - 11.00,4.45,7.40,10.20
PVR 11.00,4.30,11.00	Cine Planet 10.35,1.20,7.35,10.20
PVR బంజారాహిల్స్ 11.00,7.25	దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
PVR 11.30,5.15,11.00	11.15,2.15,9.15
PVR 1000,1.15,4.30,7.45,11.00	Cinetown మియాపూర్ - 11.15,6.15,9.15
PRASADS ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45	MULTIPLEX ఎల్.బి.నగర్ 11.00,4.30
	ASIAN హన్మకొండ - 11.00,4.40,1015
	GEETHA ASIAN నిజామాబాద్ - 10.30,4.30,10.30
INOX 11.00,2.30,6.00,9.30	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
INOX 10.00,3.10,10.10,	ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్ చెరు 11.00,2.00,6.00,9.00
సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్	శ్రీనివాస - జగిత్యాల	పార్థసారథి - కల్వకుర్తి
అమృత - హన్మకొండ	శ్రీనివాస - గోదావరిఖని	సత్యలక్ష్మి - అచ్చంపేట
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	పరమేశ్వరి - కొత్తగూడెం	భవాని 70 - కొత్తకోట
వెంకటేశ్వర - కరీంనగర్	వేణుగోపాల్ - పాల్వంచ	ఓంకార్ - భువనగిరి
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	శ్రీనివాస - సత్తుపల్లి	రంగ ఎ/సి - కోదాడ
దేవి - నిజామాబాద్	సాయిబాబా - షాద్‌నగర్	తేజ మ్యాక్స్ - సూర్యాపేట
పివిఎన్ - నల్గొండ	వెంకటేశ్వర - వనపర్తి	లక్ష్మి 70 - తాండూర్
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల	దేవి ఎ/సి - జడ్చర్ల	వెంకట్రామ - మహబూబాబాద్
వెంకటేశ్వర - నిర్మల్		

ASIAN ENTERPRISES RELEASE

సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

ఆదిలాబాద్‌టౌన్, జనవరి2: ఆదిలాబాద్ జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు అండర్-10, 12, 14 సంవత్సరాల బాల బాలికలకు ఈ నెల 4న ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 7 నుంచి 9 వరకు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గచ్చి బౌలి స్టేడియంలో జరిగే పోటీలకు పంపున్నట్లు తెలిపారు. అక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొనదల్చిన వారు ఈనెల 4వ తేదీ ఉదయం ధ్రువీకరణ పత్రాలతో జిల్లా కార్యదర్శి పిట్ల రాజేష్‌కు రిపోర్టు చేయాలన్నారు. 9492136510లో సంప్రదించాలని సూచించారు.

'12లోగా నాగోబా జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి'



వివరాలు సేకరిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ గోపి

ఇంద్రవెల్లి, జనవరి 2 : ఈ నెల 12 లోపు నాగోబా జాతర ఏర్పాట్ల పనులను పూర్తి చేయాలని జిల్లా సహాయ కలెక్టర్ గోపి అన్నారు. మంగళవారం ఆయన ఉట్నూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తో కలిసి కేస్లాపూర్ నాగోబా ప్రాంతాన్ని పరిశీలించారు. నాగోబా ఆలయంతోపాటు గోవాడ్,మర్రిచెట్టు, ఆట స్థలం, ప్రభుత్వ పథకాలను ఏర్పాటు చేసే స్టాల్స్, దర్బార్ నిర్వహించే పనులపై మెస్రం వంశీయులతో అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మెస్రం వంశీయుల సూచనల మేరకు చేపట్టాల్సిన పనుల అంచనాలందించాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు తాత్కాలిక బస ఏర్పాట్లు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి ఏర్పాట్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మండల స్థాయి అధికారులందరు సమన్వయంగా పని చేయాలన్నారు.

సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మన్నూర్‌లో రైతులకు స్ప్రింక్లర్లు అందజేస్తున్న జిల్లా ఉద్యానవన శాఖాధికారి

గుడిహత్నూర్, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన వన శాఖాధికారి నర్సింగ్ దాస్ అన్నారు. మంగళవారం మండలంలోని మన్నూర్ గ్రామంలో 50శాతం రాయితీపై మంజూరైన స్ప్రింకర్‌లను రైతులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యానవన, పట్టు పరిశ్రమ ద్వారా రైతులకు రాయితీపై స్ప్రింకర్లను అందిస్తుందన్నారు. బిందు సేద్యంతో పంటలను సాగుచేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చాన్నారు. బిందు సేద్యంతో నీరు వృథా కాకుండా పంటకు ఎంత నీరు అవసరమో అంతే తీసుకుంటుందన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసు కొని ఆర్థికంగా ఎదగాలన్నారు. దాదాపు 32 మంది రైతులకు స్ప్రింక్లర్ల పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేస్రం జలేందర్, ఉద్యానవన శాఖ విస్తరణ అధికారి శైలజ, కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

'గురుకుల పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి'

ఆదిలాబాద్‌టౌన్, జనవరి 2: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతిగృహాలలో, గురుకుల పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించేలా చూడాలని చైల్డ్‌రైట్స్ ప్రొటక్షన్స్ ఫోరం సభ్యులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జే.సాంబశివ్ మాట్లాడుతూ విద్యార్థులకు సరైన సౌకర్యం కల్పించకపోవడంతో డ్రాపౌట్ అవుతున్నారని తెలిపారు. దీంతో వారి బంగారు భవిష్యత్తు పెడతోవన పడుతుందన్నారు. విద్యా హక్కు చట్టం 2010 ప్రకారం విద్యార్థినీ, విద్యార్థులకు కల్పించాల్సిన కనీస మౌలిక వసతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థినీ, విద్యార్థులకు మానసిక శారీరక పనీష్ మెంట్‌కు గురి చేయరాదన్నారు.అంతేకాకుండా విద్య నేర్చుకున సామర్థ్యాన్ని అంచన వేసి అవరమైతే అదనపు బోధన అందించాలని కోరారు. తల్లిదండ్రులతో సమావేశాలను నిర్వహించి విద్యార్థుల ప్రగతికి సంబంధించి సమాచారాన్ని అందించాలని కోరారు. విద్యార్థులకు తగినన్ని గదులు కేటాయించి సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజయ్‌సిందే, విఠల్‌బట్లాడే, జాదవ్ అమూల్ పాల్గొన్నారు.

అవీ ఇవీ..


శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

రాజకీయాలకు అతీతంగా రక్తదానం చేయాలి

● మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్,జనవరి2: ప్రమాదంలో గాయపడిన, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆపద సమయంలో రక్తం అందించేందుకు రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువతీ యువకులు ముందుకు రావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగురామన్న అన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని మసూద్‌చౌక్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జోగురామన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనిషా, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరే.రాజన్న, గ్రంథాలయ చైర్మన్ రౌతు మనోహర్, టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అడ్డిభోజారెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇందులో భాగంగానే వృద్ధులకు దుప్పట్లు, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు.కార్యక్రమంలో సినీ నిర్మాత, ప్రముఖ హోమియోపతి వైద్యులు రవికిరణ్‌యాదవ్, రిమ్స్ డైరెక్టర్ డా.అశోక్, బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అజీజ్ పాల్గొన్నారు.

భూ సేకరణకు కావాల్సిన నిధుల వివరాలు తెలపండి

● వీసీలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎస్‌కే జోషీ

నిర్మల్‌టౌన్ , జనవరి 2 : భూ సేకరణకు కావాల్సిన నిధుల వివరాలను నిర్ణీత నమోదు ఫారాల్లో బుధవారం సాయంత్రంలోగా తెలిపాలని నీటి పారుదల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎస్‌కే జోషీ కలెక్టర్లకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, నీటి పారుదల ఎస్‌ఈలతో ఆయా జిల్లాల వారిగా ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు, ఖర్చు, మిగిలినవి ఇంకా కావాల్సిన నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రొఫార్మాల్లో ద్వారా జిల్లా మంజూరైన నిధులు, ప్రొఫార్మా - 2లో ప్రాజెక్టుల వారిగా నివేదిక, ప్రొఫార్మా - 3 యుటిలైజేషన్ సర్టిఫికేషన్ బుధవారం సాయంత్రంలోగా అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ యం. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో 27 ప్యాకేజీ కింద 862 ఎకరాల భూమికి 77.60 కోట్లు , 28వ ప్యాకేజీ 341 ఎకరాలకు 31 కోట్లు సదర్‌మాట్ ప్రాజెక్టుకు 754 ఎకరాల భూ సేకరణకు 59.5 కోట్లు మొత్తం 168 కోట్లు నిధులు భూ సేకరణకు అవసరమం ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

సమస్యల ప్రదక్షిణ

● బాసరలో భక్తులకు అసౌకర్యాలు ● కనీస వసతులు లేక ఇక్కట్లు
● వరుసగా అపశృతులు ● పడకేసిన అభివృద్ధి
● భక్తుల తాకిడిపై ఆందోళన ● నేడు ఆలయ పాలకవర్గ తొలి సమావేశం

బాసర, జనవరి 2 : బాసర సరస్వతి క్షేత్రం దేశంలోనే రెండో ప్రాచీన సరస్వతీ ఆలయం రాష్ట్రంలో ఆదాయ పరంగా మొదటి ఆరు దేవస్థానాల్లో ఒకటి మన తెలుగు రాష్ట్రాల నలు మూలల నుంచి భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఇదే స్థాయిలో మహారాష్ట్ర నుంచి చాలా మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అక్షర శ్రీకార పూజల కోసం ప్రవాస తెలుగు వారు ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి తమ పిల్లలను పూజలు జరిపించుకుని వెళ్తుంటారు. భక్తుల తాకిడి అధికంగా ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం వచ్చిన భక్తులు అసౌకర్యాలు అడుగడుగున ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దీనికి తోడు ఆలయంలో జవాబుదారీ తనం లోపించడం భక్తుల విమర్శలకు తావిస్తుంది.వీటితో పాటు ఇటీవలే చోటుచేసుకుంటున్న అపశృతుల కారణంగా ఆలయ ప్రతిష్టకు శాపంగా మారింది. ఫలితంగా ఆలయానికి భక్తుల తాకిడి తగ్గిపోతుందన్న ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయానికి నూతన పాలకవర్గాన్ని నియమించింది. పుష్కర కాలం తర్వాత ఏర్పాటైన ఈ ట్రస్ట్ బోర్డు బుధవారం తొలిసారిగా సమావేశం కానుంది. కమిటీ నిర్ణయాలతోనైనా ఆలయ పాలనలో మార్పు వస్తుందని స్థానికులు బావిస్తున్నారు. పాలక వర్గ తొలి సమావేశం నేపథ్యంలో ప్రత్యేక కథనం



● పాలన గాడిన పడేనా ?

ఆలయంలో పాలన గాడితప్పింది. ఎవరు ఎప్పుడోస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఆలయ సిబ్బంది. అధికారులు వైదిక సిబ్బంది. ఇలా అన్ని విభాగాల వారు ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇందుకు ఇటీవల చోటుచేసుకున్న వరుస అపశృతులే నిదర్శనంగా చెప్పుకోవచ్చు ఫలితంగా ఈ మధ్య సమన్వయ లోపం ఆలయ ప్రతిష్ట మసకబారే పరిస్థితులు తలెత్తుతున్నాయి. గడిచిన ఆరు నెలల వ్యవధిలో వీవీపీ దర్శనం కారణంగా అమ్మవారికి ఆలస్యంగా నైవేద్యం సమర్పించడం రెండు సార్లు ఉదయం అమ్మవారికి జరిగే విశేషాభిషేక పూజకు పూజారులు ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరు కావడం సమయానికి రాకపోవడం తో ప్రధానమైన అభిషేక పూజ అలస్యంగా ప్రారంభం కావడం అమ్మవారి ఆలయం నుంచి విగ్రహాన్ని తీసుకెళ్లి నల్లొండలో ఆలయ పండితులు ప్రైవేటుగా పూజలు నిర్వహించడం వంటి ఘటనలు ఆలయ ప్రతిష్ట దెబ్బతీసేల చోటుచేసుకుంటున్నాయి. భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా నూతన కమిటీ ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

● పడకేసిన అభివృద్ధి

రాష్ట్రంలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ వంటి ప్రధాన దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు రూ. కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతుంటే ఇక్కడ మాత్రం కనీస వసతులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడన్నర ఏళ్ల కాలం నుంచి నేతలు బాసర అభివృద్ధిపై ప్రకటనలు ఇస్తున్నప్పటికీ అవి కార్యరూపం దాల్చడం లేదు. ఎంతో ప్రాశస్త్యం గల ఈ ఆలయ అభివృద్ధిపై భక్తులు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగేళ్ల నుంచి భక్తుల వసతి మెరుగుపరిచేందుకు ఒక్క పని కూడా చేపట్టిన దాఖలు లేవు. ఫలితంగా సాధారణ దినాల్లో సైతం ఉన్న వసతులు భక్తులను సరిపోక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఇక ప్రత్యేక, ఉత్సవ దినాల్లో భక్తుల కష్టాలు ఇక చెప్పనక్కర్లేదు.

● ప్రధాన పోస్టులన్నీ ఖాళీ

ఆలయంలో కీలక పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. నవంబర్ నెలలో పదవీ విరమణ పొందిన స్పెషల్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి తర్వాత ఇన్‌చార్జీ అధికారితోనే పాలన కొనసాగుతోంది. ప్రభుత్వం నిజామాబాద్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సోమయ్య ఆలయానికి ఇన్‌చార్జీ ఈవోగా ఉన్నారు. ఇప్పటికే ఆయిన నిజామాబాద్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌గా ఇంచార్జీ బాధ్యతలను నిర్వహిస్తున్నా ఆయన అక్కడే బిజీగా ఉంటున్నారు. అత్యవసరమైతే తప్ప బాసరకు వచ్చే పరిస్థితులు లేవు. నిత్యవేలాది మంది వచ్చే ఆలయానికి రెగ్యులర్ ఈవో నియామించాల్సిన అవసరం ఉంది అలాగే ఇంజనీరింగ్ విభాగంలోని పోస్టులన్ని ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ పనిచేసిన డీఈ, ఏఈ పదేళ్ల క్రిందటే బదిలీపై వెళ్లడంతో అప్పటి నుంచి భర్తీ కాలేదు. ఇలా కీలక పోస్టులు ఖాళీగా ఉండడంతో పాటు ఆలయంలో సిబ్బంది కొరత పరిపాలనకు ఆటంకంగా మారింది.

● భక్తుల ఎజెండా..

ఈ నెల మూడో వారంలో సరస్వతీ అమ్మవారి జయంతోత్సవం జరుగనుంచి ప్రతీ సారి మాదిరి కాకుండా ఈ సారి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలి. అమ్మవారి ఆలయం నుంచి గోదావరి తీరానికి, రైల్వే స్టేషన్ వరకు దేవస్థానం ఏర్పాటు చేసిన బస్సు ఒకటే ఉండడంతో భక్తులకు పూర్తి స్థాయి సేవలు అందడం లేదు. మరో బస్సును ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. నిత్య వేలాది మంది వచ్చే పుణ్యక్షేత్రంలో భక్తులు సేద తీరేందుకు చోటు కరువైంది. పార్కులు లేకపోవడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని వెంటనే తిరుగుప్రయాణమవుతున్నారు. గతంలో మాదిరిగా ఆలయం వద్ద ఉద్యానం వంటివి అభివృద్ధి చేస్తే భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉంది. అదేవిధంగా గోదావరి తీరాన్ని అందంగా పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉంది. పుణ్యక్షేత్రానికి ముఖ్యంగా తమ పిల్లలకు అక్షర శ్రీకారం జరిపించే భక్తులతో పాటు తమ పిల్లలతో అమ్మవారిని దర్శించుకునే భక్తులు కూడా అధికంగా ఉంటారు. పరీక్షల కంటే జనవరి ఫిబ్రవరి, నెలల్లో అమ్మవారి దర్శనానికి పెద్దఎత్తున విద్యార్థులు వస్తుంటారు. విద్యార్థులు ఆలయంలో అర్చన పెన్నులు, నోటు పుస్తకాలకు అర్చన పూజలు చేసుకునేందుకు లేకపోవడంతో అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణామవుతున్నారు. అలా కాకుండా విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం వంటి చోట్ల ప్రత్యేకంగా విద్యార్థులకు సామూహికంగా పూజలు నిర్వహించేలా ఏర్పాటు చేస్తే ఆలయానికి వచ్చే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

సంస్కృతిని చాటుకున్న ఆదివాసీ మహిళ

● ఎమ్మెల్యే సమక్షంలో నాటు నువ్వుల నూనెను తాగిన తొడసం ఆడపడుచు

నార్నూర్, జనవరి 2 : గత 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఖాందేవుని జాతరలో తొడసం ఆదివాసీ మహిళ రెండున్నర కిలోలకి పైగా నాటు నువ్వుల నూనెను తాగి తమ సాంప్రదాయాన్ని నిరూపించుకుంది. సోమవారం నార్నూర్‌లో ఖాందేవునికి మొక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, జడ్పీటీసీ రూపవంతిపుష్కర్, ఎంపీపీ గోవింద్, సర్పంచ్ బానోత్ గజానందనాయక్, ఎంపీటీసీ ఆడే సురేష్ తదితర సమక్షంలో ఖాందేవుని సాక్షిగా ఇంట్లో తయారు చేసిన నాటు నువ్వుల నూనెను సేవించింది. ఇలా సాంప్రదాయాలకు ప్రతీకగా ఆది వాసుల చరిత్ర ఉందని తొడసం ఆడపడుచులు ఖాందేవునికి మొక్కులు తీర్చుకోనేందుకు భారీగా తరలి వచ్చారు. నార్నూర్ మండలంలోని ఖైర్‌దట్వా గ్రామానికి చెందిన మడావి హనువంతి బాయి నువ్వుల నూనెను సేవించడంతో పలువురు సాం ప్రదాయాన్ని మెచ్చుకున్నారు. ఇంత భారీ స్థాయిలో నూనెను సేవించడం గొప్ప విషయం అంటూ చూసిన వారు చర్చించుకున్నారు. దేవుళ్లకు ప్రత్యేక పూజలు చేయడంతో పాటు తమ సాంస్కృతి ఆచారాలను గౌరవిస్తామని ఆదివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మీ మాట్లాడుతూ ఖాందేవుని ఆలయం వద్ద సౌకర్యాల రూపకల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఐదు లక్షలతో కమ్యూనిటి హాల్ భవనం మంజూరు చేస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా మూత్రశాలలు, మరుగుదొడ్లు, మహిళలు, పురుషుల కు నివాసం ఉండేందుకు సముదాయాలు ఏర్పాటు చేసే క్రమంలో చర్యలు తీసుకుంటున్నామని


నాటు నువ్వుల నూనె

అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో శాంతి యుతంగా ఉండి అభివృద్ధికి బాటలు వేయాల్సిన అవసరం ఉందని తమ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం కల్పిస్తుందని, తమ ఆలయాల రక్షణకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. తరతరాల చరిత్రను జ్ఞాపకం ఉంచేలా ఆదివాసులు ప్రణాళిక బద్ధంగా తమ ఆచారాలను కాపాడుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఇది ఇలా ఉండగా ఇంట్లో తయారు చేసిన నువ్వుల నూనెను తొడసం ఆడపడు చు సేవించడంతో తమ సాంస్కృతి ఎలా ఉందో ఇట్టే తెలిసి పోతుందని, గిరిజనులు చర్చించుకోవడం విశేషం, ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు మెస్రం శేఖర్, తొడసం నాగోరావు, ఖమ్ముపటేల్, మెస్రం నానాజీ, మడావి మాన్కు, ఉర్వేత రూప్‌దేవ్, రాథోడ్‌రమేష్, మోతేరాజన్న పాల్గొన్నారు.ఈసందర్భంగా పోలీసు అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి పూజలు చేశారు.ఈ సంస్కృతిని కాపాడుకునే దిశలో ఎమ్మెల్యే కోవ లక్ష్మీ తొడసం వారికి చుట్టరికం కావడంతో బహుమానాన్ని ఇవ్వడం విశేషం.

నిధుల ఖర్చుల వివరాలపై ధ్రువీకరణ పత్రం అందించాలి

● ప్రిన్సిపల్ సెక్రెటరీ జోషీ


వీసీలో ప్రిన్సిపల్ సెక్రెటరీ జోషీ

ఆదిలాబాద్‌టౌన్,జనవరి 2: ఆదిలాబాద్ జిల్లాలో వివిధ పనుల నిమిత్తం చేపడుతున్న భూ సేకరణకు కావాల్సిన నిధులు, ఇంతకు ముందు అందించిన ఖర్చుల వివరాలు, వినియోగంపై ధ్రువీకరణ పత్రం అందించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ జోషీ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లతో భూ సేకరణ నిధుల వివరాలు, ఖర్చులు, వినియోగంపై ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్‌తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు జిల్లాలో ఇప్పటి వరకు భూ సేకరణకు కేటాయించిన నిధులు ఎంత వరకు ఖర్చు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నిధుల వినియోగంపై పూర్తి నివదికలు అందించాలన్నారు. అటు భూ సేకరణ ఎంత వరకు చేశారో ఇంకా నిధులు ఎంత వరకు అవసరం ఉన్నాయో నివేదికలు సమర్పించినట్లయితే మార్చి వరకు అవసరం ఉన్న నిధులను అందజేయడం జరుగుతుందన్నారు. దీనిపై కలెక్టర్ డి.దివ్య మాట్లాడుతూ ఇప్పటికే భూ సేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించడం జరిగిందని, వాటిని పంపించినట్లు తెలిపారు. ఇందులో జేసీ కృష్ణారెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, ఎస్‌ఈ ఇరిగేషన్ హన్మేష్ , డిప్యూటీ ఈఈ రమణ, ఏఈ సుశీల్‌కుమార్ తదితరులున్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

గూడెంగుట్టపై పుష్య పౌర్ణమి సందడి

▸ భక్తిశ్రద్ధలతో స్వామికి ప్రత్యేకవ్రతాలు, అభిషేక పూజలు


వ్రతమండపంలో వ్రతాలను ఆచరిస్తున్న భక్తులు

దండేపల్లి జనవరి 2: పుష్య మాస పౌర్ణమి పురస్కరించుకుని దండేపల్లి మండలంలోని శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల సందడి నెలకొంది. పౌర్ణమి సందర్భంగా వందలాది మంది భక్తులు సత్యదేవుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. పుష్య పౌర్ణమి సందర్భంగా భక్తులు కుటుంబ సమేతంగా అభిషేక పూజలు, కుంకుమార్చనతో పాటు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నోముకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ సమీపంలోని పవిత్ర గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పౌర్ణమి సందర్భంగా వచ్చిన భక్తులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామి వారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన్నట్లు దేవస్థానం చైర్మన్ గోవర్ధన వెంకటస్వామి, ఆలయ ఈవో టి. నారాయణ, ఆలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్ రమణారావు, సత్యనారాయణ తెలిపారు.

ఒకే ఈతలో ఆవుకు రెండు లేగ దూడలు

దండేపల్లి, జనవరి 2: మండలంలోని గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని రంగంపల్లె గ్రామానికి చెందిన రైతు రేణు కుమార్‌స్వామికి చెందిన ఆవు ఒకే ఈతలో రెండు లేగ దూడలకు జన్మనిచ్చింది. సర్వసాధారణంగా ఆవు, గేదె ఒక ఈతలో ఒకటే దూడకు జన్మనిస్తాయి. కానీ ఇక్కడ మాత్రం ఆవుకు రెండు దూడలు జన్మించడంతో స్థానికులు వింతగా తిలకించారు. దీనిపై మండల పశువైద్యాధికారి డాక్టర్ కిషోర్‌ను అడుగగా జన్యులోపం వల్ల ఇలా ఆవులు, గేదెలకు రెండు దూడలు పుట్టుతాయని తెలిపారు.


రంగంపల్లెలో ఆవుకు జన్మించిన లేగ దూడలు